

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
12 పేజీలు | శుక్రవారం 27 అక్టోబర్ 2023 | www.navatelangana.com



నల్లగొండ పోరాటాల ఖిల్లా

- ప్రజలు,ఈ ప్రాంత కమ్యూనిస్టులు ఉద్యమ చైతన్యులు
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

నల్లగొండ జిల్లా ఉద్యమాల ఖిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులని రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా మునుగోడులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. నల్లగొండ ప్రాంతాన్ని కమ్యూనిస్టులు ఉద్యమాల ద్వారా ప్రభావితం చేశారన్నారు.కమ్యూనిస్టుల ఉద్యమ చైతన్యం వృథా కావద్దన్నారు.ఈ ప్రాంత కమ్యూనిస్టులకు నీతి నిజాయితీ గల చరిత్ర ఉందన్నారు.ప్రజా ఉద్యమ చైతన్యంతో ధన ప్రవాహాన్ని ఓడించాలన్నారు. ధన మదంతో కొంతమంది బెహర్ గాళ్లు పార్టీలు మారుస్తూ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మునుగోడు ప్రజలను మోసగించలేరు అన్నారు. మునుగోడు ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు. ప్రజలు ఇచ్చిన పదవిని అమ్ముకున్న మోసగాళ్లకు ఉప ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. ఓట్లు తలరాతలనే మారుస్తాయన్నారు. అదే చైతన్యంతో బీఆర్ఎస్ గెలిపించాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సబండ వర్గాల ప్రజలను గౌరవించుకుంటున్నామన్నారు. ఫ్లోరైడ్ తో బాధపడుతున్న మునుగోడు ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం విముక్తి కల్పించామన్నారు. సాగునీటి ఇబ్బందులను తీర్చేందుకు పాలమూరు ఎత్తిపోతల పథకమును పూర్తి చేసే బాధ్యత నాదే అన్నారు.ఏడాదిన్నరలో పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గం లో 2లక్షల ఎకరాలకు సాగునీరు సౌకర్యం కల్పిస్తానన్నారు. ఇప్పటికే తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేశామన్నారు. పొరపాటున కాంగ్రెస్ ఓటేస్తే వెనుకటి రోజులు వస్తాయన్నారు.60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస తీశారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావడం లేవన్నారు. ఆ రాష్ట్ర ప్రజలు రోడ్లెక్కే పరిస్థితి దాపురించిందన్నారు. టిఆర్ఎస్ చేపట్టిన 24 గంటల ఉచిత విద్యుత్తు రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు దేశానికే తలమానికంగా నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, గీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బీఆర్ఎస్ నాయకులు జిల్లా మార్కండేయులు వేమిరెడ్డి నరసింహారెడ్డి,మునగాల నారాయణరావు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీలు సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడమే లక్ష్యం

- సమస్యలపై గళమెత్తే నాయకులను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి


8 లో...



నా కోసం కాదు.. ప్రజల కోసమే బతుకుతా..

- అభివృద్ధిని చూడండి... ఆశీర్వదించండి
- ప్రజలే బలం ప్రగతే ధ్యేయం
- చిల్లర రాజకీయాలు చేయను... తాటాకు చప్పుళ్లకు భయపడొద్దు

8 లో...



పోరాటాల పురిటి గడ్డ దేవరకొండ ఖిల్లా

- కమ్యూనిస్టులు ,కాంగ్రెస్ లదే హవా
- ఏనాడు డిపాజిట్ రాని బీజేపీ, గెలుపొందని టీడీపీ
- పోటీ పడుతున్న బీఆర్ఎస్ ,కాంగ్రెస్

సీఎన్‌లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శుక్రవారం | అక్టోబర్ 27 2023 | www.navatelangana.com

ఓరుగంటి యాదయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన ఓరుగంటి యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కరణ నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంటమాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , నాయకులు కొండ శంకర్ గౌడ్, రాంమూర్తి , లక్ష్మీనర్సయ్య , వెంకన్న , శ్రీను , చంద్రయ్య , యం.డి యూసుఫ్ , చనగాని రాజశేఖర్ గౌడ్, వంటెపాక నక్షత్ , పందిరి సతీష్ ఉన్నారు.

నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

ఎన్నికల అధికారి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఆలేరు అసెంబ్లీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన, నియమావళి, నామినేషన్లు ఏ విధంగా వేయాలని తెలియజెశారు , ఎలాంటి పత్రాలు జతపరచాలి, ఇప్పటివరకు అందిన ఓటర్ నమోదు దరఖాస్తులు ఫారం -6 గురించి తెలిపారు. అభ్యర్థుల ప్రచార వాహనాల అనుమతులు, సభల అనుమతులు, సివిజిల్ గురించి సవివరంగా మాట్లాడారు ఈ సమావేశంలో పోలీస్ శాఖ అధికారులు, నియోజకవర్గ, మండల, తాసిల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా చైర్మెన్‌గా సలీం

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ నల్గొండ జిల్లా చైర్మెన్ గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి సలీం ను నియమిస్తూ జాతీయ మైనార్టీ సెల్ కార్యదర్శి తెలంగాణ ఇన్చార్జి మహమ్మద్ అజీమ్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని గురువారం హైదరాబాదులో తెలంగాణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మెన్ షేక్ అబ్దుల్లాహ షోహెల్ అందజేశారు. నూతనంగా ఎన్నికైన జిల్లా చైర్మన్ ఎండి సలీం మాట్లాడుతూ ఎన్ఎస్ యూఐ, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. నల్గొండ జిల్లాలో మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటాలు చేస్తామన్నారు తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర కేంద్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఆయన నియమకం పట్ల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ పిసిసి కార్యదర్శి చిరుమర్రి కృష్ణయ్య, ఎన్ఎస్ఈఐ జిల్లా అధ్యక్షులు ఎం ఏ అరిఫ్ హర్షం వ్యక్తం చేశారు.

గాయపడ్డ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -పెద్దవూర



అనుముల మండలం, శ్రీనాథపురం గ్రామానికి బొమ్మెనబోయినా కుమార్, మద్దెల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండ, సంకల్ప హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నారు.ఈ విషయాన్ని తెలుసుకొనిగురువారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోములభగత్ నల్గొండ ఆసుపత్రికి వెళ్లి బాధితుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొప్పెన విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆడెపు యాడయ్య, పాల్వాయి లింగయ్య, కొండా ఏడుకొండలు, పెరుమాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్, రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతుబంధు పథకం నిలిపివేయాలని ఎలక్షన్ కమిషన్ ఫిర్యాదు చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను గురువారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అగ్ర నాయకులు భారత ఎన్నికల సంఘానికి రైతు బంధు పథకంలో భాగంగా రైతుల ఖాతాలలో పెట్టుబడి సాయం జమ చేయవద్దని పిర్యాదు చేసిన సందర్భంగా దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మ దగ్ధం చేసినట్లు ఎమ్మెల్యేలను భాస్కర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పార్టీ సీనియర్ నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఎంత కపట ప్రేమ చూపుతుందో ఇప్పుడు తెలిసిందని అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ , మండల సర్పంచుల ఫారం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శీను, ఏఎంసీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, సర్పంచులు బాలు, తుమ్మల కొండలు, కుర్ర పకీర ,రమావత్ బాలు, కో ఆప్షన్ నెంబర్ బాబ్జాన్, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, గుండా సీతారామయ్య బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం అందజేసిన బుసిరెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర



నల్గొండ నాగార్జునసాగర్ నియోజకవర్గం,పెద్దవూర మండలం,గేమ్యానాయక్ తండా పంచాయతీ లోనిగజగరాం తండా లో కొత్తగా నిర్మించబోయే సేవాలల్, మహాలక్ష్మి అమ్మవారి దేవాలయానికిగురువారం బుసిరెడ్డి ఫౌండషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి రూ.50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ కో ఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, యస్.మోతిలాల్, యస్.హర్చన్,యన్.సక్రియా నాయక్,ఆర్.మోతిలాల్,యస్.అశోక్,యస్.మోతిలాల్,యస్.లోకేష్,జె.రమేష్ నాయక్,రమావత్ లక్ష్మణ్ నాయక్,షేక్ ముస్తాఫ, షేక్ రఫీ, ఇస్రం లింగస్వామి,అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి,పాతనబోయిన కోటయ్య, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి పై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై చేసిన అనుచిత వ్యాఖ్యలను జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ఖండించారు. గురువారం నకిరేకల్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ బచుపల్లి శ్రీదేవి ఎంపీపీ కావడానికి కృషి చేసిన చిరుమర్తి లింగయ్య పై ఆరోపణలు చేయడం తగదన్నారు. చిరుమర్తి ప్రోటో కాల్ పాటించడం లేదని, అనుచర గణం పై తప్పుడు కేసులు పెడుతున్నారన్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. గత మూడేళ్లుగా ఎంపీపీ శ్రీదేవి అధికారిక కార్యక్రమాలలో, పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు మురారిశెట్టి కృష్ణమూర్తి, పెండెం సదానందం, అబ్బ గోని శ్రీనివాస్, మహమూద్ అలీ, చెవుగోని శంకర్, రాచకొండ వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ -చిట్యాల టౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ౖట్టణ కేంద్రంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కల్లూరి మల్లారెడ్డి ,కొలను వెంకటేశం ,మర్ల రామిరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, కోనేటి కృష్ణ ,బెల్లి సత్తయ్య ,గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి ,జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్ ,దాసరి నరసింహ, వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని టిఆర్ఎస్ పార్టీ నల్లగొండ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి కోరారు. గురువారం కనగల్ మండలం ధర్వేశిపురం లో రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. నల్గొండ పట్టణంలోని పలు వార్డులలో ఉన్న అపార్ట్మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పూజిత అపార్ట్మెంట్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.భావితరాల భవిష్యత్తు కోసం కెసిఆర్ ప్రభుత్వాన్ని బలపరచాలన్నారు. నల్లగొండ అభివృద్ధి మరింత కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఓ మాలే శరణ్య రెడ్డి, మాజీ ఎంపీపీ రజిత రెడ్డి, మందడి లిఖితాసైదిరెడ్డి, కవిత,కున్ రెడ్డి సరోజ, కత్తుల సంధ్య, కంచర్ల విజయరెడ్డి, తదితరులు ఉన్నారు.

పిల్లి రామరాజు ఎమ్మెల్యేగా గెలుపొందాలని పాదయాత్ర

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గం సింహం గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందాలని గురువారం ఉదయం పొనుగోడు, రామచంద్రాపురం, కుర్రంపల్లికి చెందిన ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పొనుగోడు సెంటర్ నుంచి ధర్వేశిపురం శ్రీ రేణుక ఎలమ్మ తల్లి దేవస్థానం వరకు పాదయాత్రగా చేరుకొని ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాశం లింగయ్య, ఆరేళ్ల నరసింహ, మోపురి గణేష్ చారి, పాశం నాగేందర్, పులకరం జయకృష్ణ, జోగు ప్రకాష్, చాడ శ్రీను, పాశం నాగరాజు, శ్రావణ్, కొండరాజు, చాడ వేణు, కొండ జగన్, పాశం కుమార్, శివ, శ్రవణ్, నారా బత్తుల లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు అభ్యర్థులు పాటించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

శాసనసభ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని ఆర్డీఓ చెన్నయ్య సూచించారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాలకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జతపరచాల్సిన డాక్యుమెంట్ల వివరాలను తెలియపరిచారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 23 అంశాలతో కూడిన నియమ నిబంధనల పత్రాలను రాజకీయ పక్షాలకు అందించారు. ఎవరైనా అభ్యర్థులు ప్రచార సమయంలో ప్రలోభాలకు గురి చేస్తే 08689 295001 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు అదేవిధంగా సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని దాని ద్వారా కూడా ఫిర్యాదులు అందించవచ్చునని వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దారులు రాజకీయ పక్షాల నాయకులు తిరునగరు భార్గవ్ నల్లమోతు సిద్దార్థ వీరేపల్లి వెంకటేశ్వర్లు రవి నాయక్ ఉదయ భాస్కర్ సైదిరెడ్డి సలీం తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

వంగాల స్వామి గౌడ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని నెమిలకాల్వకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ రాజకీయ నాయకుడు వంగాల స్వామీ గౌడ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. స్వామీ గౌడ్ అంత్యక్రియలు స్వగ్రామం నెమిలకాల్వలో నిర్వహించనున్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రిటైర్డ్ న్యాయవాది వంగాల ఈశ్వరయ్య గౌడ్ పాల్గొని స్వామీ గౌడ్ మృత దేహం పై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ధాన్యంలో తేమ, తాలు లేకుండా చూసుకోవాలి



భువనగిరిరూరల్‌లో..

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీఆర్‌డీఓ నాగిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని నాణ్యతగా తీసుకురావాలని ధాన్యంలో తాలు, తేమ లేకుండా చూసుకోవాలని భువనగిరి డీఆర్డీఓ నాగిరెడ్డి అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని సురపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సునీల్ రెడ్డి, సీసీ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ అండాలు, సంఘ పాలెం అధ్యక్షురాలు లక్ష్మమ్మ, వివో ఏ మంజుల, రైతులు సత్తిరెడ్డి అనంతరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని రైతులు విక్రయించాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చూసుకోవాలని తహశీల్దార్ అండాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్‌తో పాటు మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో



ఆత్మకూర్(ఎం)లో..

ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో నిరంజన్‌వలితో కలిసి గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శిల్ప, మోత్కూరు మార్కెట్ సెక్రటరీ ఉమామహేశ్వరరావు, ఏపిఎం పకీరయ్య, సీసీలు వెంకన్న, భాస్కర్, ఏఈఓ మనిషా, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండలంలోని డిరాపాక, అడ్డగూడూరు, కోటమర్తి, ధర్మారం, చౌల్లరామారం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిడిఓ చంద్రమౌళి



అడ్డగూడూరులో..

గురువారం ప్రారంబించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ: రైతులు ధాన్యం కొనుగోలుకేంద్రాలలో వడ్లు అమ్మి మద్దతుధరపొందాలన్నారు.ధళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. ఈకార్యక్రమంలో ఏపిఎం బి .వెంకటేశ్వర్లు ,ఏపిఓ ఎస్ రవిందర్, సి సి లు యాదయ్య, ప్రసాద్, ఎం ఎస్ అధ్యక్షురాలు అల్లె కల్పన ,గ్రామ సమాఖ్యలు అఫిజ, వీరలక్ష్మీ, ఎల్లయ్య, జ్యోతి, సజాత, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఎఈఓ స్వేత, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం

- వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని బస్వాపురం, ముత్తిరెడ్డి గూడెం, గంగసానిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, మాట్లాడారు. ఆయనకు గ్రామంలోని మహిళలు మంగళహారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇంటింటికి వివరిస్తూ ప్రతీ ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశములో వారు మాట్లాడుతూ రెండు సార్లు బీఆర్ఎస్ కి అవకాశం ఇస్తే ఏ అభివృద్ధి చేయలేదని కమిషన్ల కోసం అన్ని రిజర్వాయర్, ప్రాజెక్టుల వ్యయాన్ని పెంచారని, నాడు కాంగ్రెస్ పూర్తి చేసిన ప్రాజెక్టు లన్ని దృఢంగా ఉన్నాయని కానీ బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్ళకే కుంగి పోయిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో పేద వాళ్లకి న్యాయం జరగదని నిరుద్యోగ యువతకి ఉద్యోగం అవకాశాలు కూడా ఇవ్వలేక పోతున్నారని,మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్ దే అని తెలియజేసారు. ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారని ఇక రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు.



అనంతరం వివిధ పార్టీ ల నుండి కాంగ్రెస్ లో వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంల జంగయ్య యాదవ్, వల్లందాస్ ఆదినారాయణ, కోట పెద్ద స్వామి, ఎడ్ల శ్రీనివాస్, ఫకీరు కొండల్ రెడ్డి, విట్టల్ వెంకటేష్, కుక్కదువు సోమయ్య, బాబురావు, నాగయ్య గౌడ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో శేఖర్ రెడ్డిని గెలిపించాలి

- ఎమ్మెల్యే సతీమణి వనిత శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని అనంతారం, నమాత్ పల్లి గ్రామాలలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని మూడవసారి గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి వనిత శేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ప్రజలను భయభ్రాంతులనుంచి, శాంతియుతంగా జీవించేందుకు వాతావరణాన్ని కల్పించడంలో నెలకొల్పడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేష్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ చిందం మల్లికార్జున్, మాజీ సర్పంచులు విట్టల్ రఘురామయ్య, చింతల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బబ్బురి రమేష్ గౌడ్, నాయకులు తెల్జురి మల్లేష్ యాదవ్, పల్లెపాటి హరిబాబు, బొట్టు మల్లేష్, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనార్ధన్‌రెడ్డి సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



బొరెం జనార్ధన్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం తూర్పుగూడెం గ్రామంలో అమరుడు కామ్రేడ్ బొరెం జనార్ధన్ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపానికి నివాళులర్పించి బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడారు. తూర్పుగూడెం, మందోల్లగూడెం, సింగరా చెరువు గ్రామాలలో సీపీఐ(ఎం) పార్టీ పక్షాన ప్రజల సమస్యలపై నిరంతర పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. తూర్పుగూడెం గ్రామంలో బీసీ కాలనీ ఏర్పాటుచేసిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ జనార్ధన్ రెడ్డి అని తెలిపారు. ఆయన ఆశయాలను ఎప్పటికీ కొమనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చిన్న కొండూరు ఎంపీటీసీ చిన్నబోయిన వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండె శ్రీశైలం, సింగిల్ విండో డైరెక్టర్ నర్సిరెడ్డి, సప్పిడి లక్ష్మారెడ్డి, మానే సాలయ్య, సప్పిడి రాఘవరెడ్డి, ధర్మేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇట్టబోయిన సాలయ్య, కందాటి వంశీ, పిట్టల లక్ష్మయ్య, శ్యాంసుందర్ రెడ్డి కాటబత్తిని భీమయ్య, శివ, యాట ముత్యాలు, పాపగల్ల లింగస్వామి, కస్తూరి లింగస్వామి పాల్గొన్నారు.



'కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయండి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని, పటేల్ గూడెం గ్రామంలో గురువారం, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించరు. తేదీ 29 ఆదివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించు, బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడెం ఇంచార్జ్ కోటగిరి ఆంజనేయులు, మాజీ, ఎంపిటిసి, పిక్క. శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక. మధు, యూత్ అధ్యక్షుడు నిడికొండ. ప్రవీణ్, బిఆర్ఎస్వి అధ్యక్షుడు బంద్రు. గణేష్, పిల్లిట్ల. కుమార్, వార్డు మెంబర్ గ్యార. సురేష్, రైతు కన్వీనర్ బొమ్మ కంటి. బిక్షపతి మామిడాల.సంపత్, ఏవితే.శ్రీశైలం, బండ. జహంగీర్, బండ. రమేష్, జంగిడి. ప్రవీణ్, పిక్క. ఆంజనేయులు, ఏనుగు. సంపత్ రెడ్డి, గ్యార. రాజు, బొందుగుల. యాకూబ్, భూతరాజు. కనకరాజు, పిల్లిట్ల.కుమార్, గ్యార.చంద్రయ్య, పిల్లిట్లా.అమరేందర్, పొన్నాల. మహేందర్, బొందుగుల విల్సన్, శోభారాణి, ప్రశాంతి, రేణుక, సునీత తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

దోపిడి వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పోరాటం చేసిన దుడాల వెంకన్న ఆశయ సాధన కృషి చేస్తామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో దుడాల. వెంకన్న 34వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశానికి బెజడీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చిరబోయిన రాజయ్య, ఇక్కిరి కుమార్, కె.గోపాల్ రెడ్డి, వంగాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ

పోరాటాల పురిటి గడ్డ దేవరకొండ ఖిల్లా

- కమ్యూనిస్టులు ,కాంగ్రెస్ లదే హవా
- ఏనాడు డిపాజిట్ రాని బీజేపీ, గెలుపొందని టీడీపీ
- పోటీ పడుతున్న బీఆర్ఎస్ ,కాంగ్రెస్



నవతెలంగాణ-దేవరకొండ

పోరాటాల పురిటి గడ్డ దేవరకొండ ఖిల్లా. ఇక్కడి ప్రజలు సామాజిక, సాంఘిక సమస్యలపై స్పందించే కమ్యూనిస్టులకు కంచుకోట. జంట నగరాలకు తాగునీరు అందించే ఏ ఎమ్మార్ ప్రాజెక్టుతో పాటు అనేక రిజర్వాయర్లను సొంతం చేసుకున్న ఈ ప్రాంతం క్రమక్రమంగా కరువు నుంచి శాశ్వతంగా విముక్తి కానుంది .అతి పెద్ద రెవెన్యూ డివిజన్ గా, మున్సిపాలిటీగా, ఏడు మండలాలతో నియోజకవర్గం ముఖచిత్రం కొత్త రూపును సంతరించుకోనుంది .దేవరకొండ నియోజకవర్గాన్ని 1957 కు పూర్వం ఉమ్మడి చందంపేట మండలం పెద్ద మునిగల్ నియోజకవర్గంగా పిలిచేవారు. 1952లో పెద్దమునిగల్ నియోజకవర్గం ఏర్పాటు అనంతరం జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థి అనంతరామారావు విజయం సాధించారు .1957లో దేవరకొండ నియోజకవర్గం కేంద్రంగా మారింది. ద్వి సభ్య శాసన సభ స్థానాలుగా ప్రారంభమయ్యాయి. ఈ రెండు స్థానాలకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు .1952 నుంచి 2018 వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఒకసారి పిడిఎఫ్, 7సార్లు సిపిఐ, మరో 7 సార్లు కాంగ్రెస్, మరో ఒకసారి బి ఆర్ ఎస్ గెలుపొందింది. ఆది నుంచి కమ్యూనిస్టు, కాంగ్రెస్ పార్టీలకు కంచుకోటగా దేవరకొండ నియోజకవర్గం రాజకీయాలలో జరిగిన పరిణామాల నేపథ్యంలో టిడిపి, బిఆర్ఎస్ లు బలం పుంజుకున్నాయి .కానీ ఏనాడు టిడిపి గెలుపొందలేదు .బిజెపికి డిపాజిట్ రాలేదు. 1962 లో ఒకసారి షెడ్యూల్ కులాల వారికి రిజర్వుడ్ అయ్యింది .మొట్టమొదటి సిపిఐ అభ్యర్థి ఎలిమినేటి పెద్దయ్యను ఎమ్మెల్యేగా గెలిపించారు. 1967ు 72 లో జనరల్ గా ప్రకటించారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డంపల్లి నారాయణరెడ్డి, 1972లో సిపిఐ అభ్యర్థి బొడ్డుపల్లి రామశర్మ గెలుపొందారు .1978 నుండి దేవరకొండ నియోజకవర్గాన్ని ఎస్టీలకు రిజర్వ్ చేశారు. 1978లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ కు చెందిన ధీరావత్ రవీంద్ర నాయక్ పోటీ చేసి గెలుపొందారు. అప్పటి సీఎం భవనం వెంకట్రాం మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. మరోసారి 1983లో రవీంద్ర నాయక్ గెలుపొందారు. 1985, 89 ,94 వరుసగా మూడు పర్యాయాలు టిడిపి మద్దతుతో సిపిఐ అభ్యర్థి మోదు బద్దు చౌహాన్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ 1999 నుండి 2014 వరకు జరిగిన ఎన్నికలలో టిడిపి పోటీ చేసినప్పటికీ గెలుపొందలేకపోయింది .బి ఆర్ ఎస్ 2014లో పోటీ చేసి 38 , 618 ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది .1998లో ధీరావత్ రా గ్యా నాయక్ కాంగ్రెస్ నుంచి గెలుపొందగా 2001 డిసెంబర్ 31న నాగర్ కర్నూల్ జిల్లా మద్దిమడుగు లో నక్సల్స్ కాల్పులు రా గ్యా నాయక్ బలయ్యారు. 2002లో వచ్చిన ఉప ఎన్నికలలో ఆయన భార్య ధీరావత్ భారతీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .2004లో కాంగ్రెస్ మద్దతుతో సిపిఐ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ గెలుపొందగా ,2009లో నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. తిరిగి 2014లో కాంగ్రెస్ మద్దతుతో సిపిఐ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొంది, 2016లో కారు ఎక్కారు .2018 లో ముందస్తుగా వచ్చిన ఎన్నికలలో రవీంద్ర కుమార్ బి ఆర్ ఎస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు .మహా కూటమిలో భాగంగా కాంగ్రెస్ నుంచి బాలునాయక్ పోటీ చేసి ఓడిపోయారు .నవంబర్ 30న జరిగే ఎన్నికలలో బి ఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపి ,బహుజన సమాజ్ పార్టీ పోటీ పడనున్నాయి. ప్రధాన పోటీ బిఆర్ఎస్ ,కాంగ్రెస్ మధ్యనే ఉంటుంది.

గతంలో దేవరకొండ ,చందంపేట, డిండి, పీఏ పల్లి మండలాలతో పాటు చింతపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాలు, గుర్రంపోడు మండలంలోని నాలుగు గ్రామాలు ,పెద్దవూర మండలంలోని మరో నాలుగు గ్రామాలు దేవరకొండ నియోజకవర్గం లో ఉండేవి. పునర్విభజనలో భాగంగా 2014లో నియోజకవర్గంలో దేవరకొండ ,చందంపేట, దిండి, చింతపల్లి ,పీఏ పల్లి ,మండలాలతో నియోజకవర్గ ఏర్పడింది .జిల్లాల పునర్విభజన అనంతరం నియోజకవర్గంలో కొత్తగా మూడు మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు కావడంతో దేవరకొండ నైసర్గిక స్వరూపం మారింది. నియోజకవర్గంలో కొండ మల్లేపల్లి ,నేరేడు గో మ్ము, గుడిపల్లి మండలాలు ఏర్పడి ఆ సంఖ్య 8 కి పెరిగింది. నియోజకవర్గంలో గతంలో 92 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా 123 గ్రామపంచాయతీలుఏర్పాటు కావడంతో 215 గ్రామపంచాయతీలలో మొత్తం 2,41, 467 ఓటర్లు నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఓటు వేయనున్నారు.

1......1952 లో మొత్తం ఓట్లు 50,945, పోలైన ఓట్లు 25 ,707 ,గెలిచిన అభ్యర్థి అనంత రామారావు (పిడిఎఫ్),వచ్చిన ఓట్లు 18, 818, సమీప అభ్యర్థి ఎంకే రావు(కాంగ్రెస్), వచ్చిన ఓట్లు 6,889.

2......1957 లో మొత్తం ఓట్లు 2,27,618, పోలైన ఓట్లు1,14,449, గెలిచిన అభ్యర్థి జి. నారాయణ రెడ్డి (కాంగ్రెస్) ,వచ్చిన ఓట్లు 25 ,200, సమీప అభ్యర్థి పీవీ .రెడ్డి(పిడిఎఫ్) ,వచ్చిన ఓట్లు 24,721.

3......1957 (ద్వి సభ) లో మొత్తం ఓట్లు2,27,618, పోలైన ఓట్లు1,14,449, గెలిచిన అభ్యర్థి ఎం .లక్ష్మయ్య(కాంగ్రెస్), వచ్చిన ఓట్లు 26, 570 ,సమీప అభ్యర్థి వి. చంద్రయ్య (పిడిఎఫ్) వచ్చిన ఓట్లు 16, 595.

4.......1962 (ఎస్సీ) లో మొత్తం ఓట్లు 61,392, పోలైన ఓట్లు 34 ,284 ,గెలిచిన అభ్యర్థి వై. పెద్దయ్య(సిపిఐ),వచ్చిన ఓట్లు 17, 425 ,సమీప అభ్యర్థి ఎం. లక్ష్మయ్య (కాంగ్రెస్) వచ్చిన ఓట్లు 12,491.

5.....1967 లో మొత్తం ఓట్లు 70,855, పోలైన ఓట్లు 49,203, గెలిచిన అభ్యర్థి జి. నారాయణరెడ్డి(కాంగ్రెస్)వచ్చిన ఓట్లు 31,422, సమీప అభ్యర్థి పి .పర్వత రెడ్డి(సిపిఐ) వచ్చిన ఓట్లు 10,441 .

6.....1972 లో మొత్తం ఓట్లు 87,465, పోలైన ఓట్లు 48,066, గెలిచిన అభ్యర్థి బి .రామశర్మ (సిపిఐ)వచ్చిన ఓట్లు 21,408, సమీప అభ్యర్థి డి. చోహన్ (కాంగ్రెస్)వచ్చిన ఓట్లు 11,239.

7......1978 లో మొత్తం ఓట్లు 95,506, పోలైన ఓట్లు64,556 ,గెలిచిన అభ్యర్థి డి .రవీంద్ర నాయక్ (కాంగ్రెస్) వచ్చిన ఓట్లు 35 ,340 ,సమీప అభ్యర్థి ఇ. హరియా(సిపిఐ)వచ్చిన ఓట్లు 19,666.

8...... 1983 లో మొత్తం ఓట్లు1,03,020, పోలైన ఓట్లు 69,051 ,గెలిచిన అభ్యర్థి డి .రవీంద్ర నాయక్ (కాంగ్రెస్) వచ్చిన ఓట్లు 23,852, సమీప అభ్యర్థి ఇ. హరియా (సిపిఐ)వచ్చిన ఓట్లు 20,692.

9........ 1985 లో మొత్తం ఓట్లు 1,16,915, పోలైన ఓట్లు 73003 ,గెలిచిన అభ్యర్థి ఎం .బద్దు చౌహన్ (సిపిఐ) వచ్చిన ఓట్లు 23,852 ,సమీప అభ్యర్థి కె .హరియా(కాంగ్రెస్)వచ్చిన ఓట్లు 20,692.

10.......1989 లో మొత్తం ఓట్లు 1,46,706, పోలైన ఓట్లు1,00,570, గెలిచిన అభ్యర్థి ఎం. బద్దు చౌహన్ (సిపిఐ)వచ్చిన ఓట్లు 49,414, సమీప అభ్యర్థి డి. రా గ్యా నాయక్ (కాంగ్రెస్) వచ్చిన ఓట్లు 44,214.

11......... 1994 లో మొత్తం ఓట్లు1,62,402, పోలైన ఓట్లు1,08,150 ,గెలిచిన అభ్యర్థి ఎం. బద్దు చవాన్ (సిపిఐ)వచ్చిన ఓట్లు56,630, సమీప అభ్యర్థి డి .రా గ్యా నాయక్ (స్వతంత్ర) పోలైన ఓట్లు 33,557.

12.......... 1999 లో మొత్తం ఓట్లు1,65,088, పోలైన ఓట్లు 1,19,164, గెలిచిన అభ్యర్థి డి. రా గ్యా నాయక్ (కాంగ్రెస్) వచ్చిన ఓట్లు 46,294, సమీప అభ్యర్థి ఎన్ .వస్యా నాయక్(టిడిపి) వచ్చిన ఓట్లు 45,907.

13......2002 లో ఉప ఎన్నిక భారతి రా గ్యా నాయక్ (కాంగ్రెస్)ఏకగ్రీవం

14....... 2004 లో మొత్తం ఓట్లు1,76,332, పోలైన ఓట్లు1,13,578 ,గెలిచిన అభ్యర్థి ఆర్. రవీంద్ర కుమార్(సిపిఐ) వచ్చిన ఓట్లు 61 ,748, సమీప అభ్యర్థి వి .శక్రు నాయక్ (టిడిపి) వచ్చిన ఓట్లు 44,561.

15........ 2009 లో మొత్తం ఓట్లు2,02,719, పోలైన ఓట్లు1,47,251 ,గెలుపొందిన అభ్యర్థి ఎన్. బాలు నాయక్ (కాంగ్రెస్)వచ్చిన ఓట్లు64,887, సమీప అభ్యర్థి ఆర్. రవీంద్ర కుమార్ (సిపిఐ) వచ్చిన ఓట్లు57,419 .

16....... 2014 లో మొత్తం ఓట్లు2,11,791 పోలైన ఓట్లు1,60,774 ,గెలిచిన అభ్యర్థి ఆర్. రవీంద్ర కుమార్ (సిపిఐ) వచ్చిన ఓట్లు57,717, సమీప అభ్యర్థి కె. బిలియా నాయక్ (టిడిపి) వచ్చిన ఓట్లు53,501.

17....... 2018లో మొత్తం ఓట్లు2,15,136, పోలైన ఓట్లు1,85,584 ,గెలిచిన అభ్యర్థి ఆర్. రవీంద్ర కుమార్(బి ర్ఎస్) వచ్చిన ఓట్లు 96,454 ,సమీప అభ్యర్థి ఎన్. బాలు నాయక్ (కాంగ్రెస్) వచ్చిన ఓట్లు 57,606.

గంజాయి రహిత కోదాడగా మార్చుతా



- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి

నవతెలంగాణ -కోదాడరూరల్

గంజాయి రహిత కోదాడగా మార్చుతా అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రెడ్లకుంట, తొగర్రాయి, కాపుగల్లు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలోని దేవుడి మాన్యాన్ని పది ఎకరాల ను పార్క్ కు ఇచ్చారు అని, చెరువులోని మట్టిని ఇష్టానుసారంగా పైసలకి అమ్ముకున్నారు. దీంతో గుంతలు పడి మత్య కారులు చేపలు పట్టకుండా ఇబ్బందులు పడుతున్నామ్ అని, కాంగ్రెస్స హయాంలో గ్రామాల్లో ఇసుక ఉచితంగా ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చినారు అన్నారు .బిఆర్ఎస్ పార్టీ హయాంలో గ్రామస్థుల కే 4000 రూపాయలు కు అమ్ముకుంటున్నారని గ్రామస్తులు పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుంది అని గెలిచిన తర్వాత గ్రామాలలో సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. సుమారు 50 కి పైగా కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార సీతయ్య, పాండురంగారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, ఈర్ల సీతారాంరెడ్డికనగాల నాగేశ్వరరావు, గంగవరపు లక్ష్మణ్, అమర్ నాయన వెంకటేశ్వరరావు, రేపూరి వెంకటాచారి, ఎంపీటీసీ లిక్కీ గురవమ్మ వెంకటయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పులి సులోచన రావు, వేనేపల్లి నరసింహారావు, బాలే బోయిన వెంకయ్య, కాశయ్య, చెడపంగు కిషోర్, ఎలమర్తి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం.. షురూ...!

- నేడు జిల్లాకు కేసిఆర్, రేపు అమీత్ షా రాక
- మొదటి వారంలో రాహుల్ పర్యటన
- క్షేత్రస్థాయి సమావేశాల్లో బిజీగా వామపక్షాలు
- జిల్లాలో వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయం వేడెక్కుతుంది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ఆయా ప్రధాన పార్టీల నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉమ్మడి జిల్లాలో ఆయా పార్టీల అగ్ర నేతలు జిల్లాలో సభలో పాల్గొనే ప్రసంగించనున్నారు. ఈ వారంలోనే అగ్రనేతలు జిల్లాకు వస్తుండడంతో ఆ పార్టీలో జోష్ నెలకొంది. వామపక్షాలు సైతం క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. ఇప్పటికే భువనగిరి, మునుగోడులో సీఎం కేసీఆర్ బహిరంగ సభ నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ మిగిలిన ఆరు స్థానాలలో కూడా అభ్యర్థులను ప్రకటించేందుకు తీవ్ర కసరత్తు చేస్తుంది. బుధవారం స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిపి మిగిలిన అభ్యర్థులు ఎంపిక చేసింది. అధికారికంగా ప్రకటించేందుకు సిద్ధమవుతుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈనెల 27న సూర్యాపేటలో జరిగే జనగర్జన సభలో పాల్గొనున్నారు. ఇప్పటికే నాలుగు అభ్యర్థులను ప్రకటించగా మిగిలిన 8 అభ్యర్థులను కూడా ప్రకటించేందుకు కసరత్తు చేస్తుంది. జిల్లాలో పోటీ చేసే నియోజవర్గాలలో వామపక్షాలు క్షేత్రస్థాయిలో సమావేశాలు జరిపి పార్టీ క్యాడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. చట్టసభలో వామపక్షాల ఆవశ్యకతను వివరించి ప్రజలు చైతన్యం తీసుకురావాలని దిశ నిర్దేశం చేస్తున్నారు.

నేడు సూర్యాపేటకు అమిత్ షా

నేడు కేంద్ర హోంమంత్రి అనూష సూర్యాపేటలో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుకు మద్దతుగా నిర్వహించే జనగర్జన సభలో పాల్గొనున్నారు. అమీషా పర్యటనతో బీజేపీ జిల్లాలో ప్రచారాన్ని ప్రారంభించనున్నారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే సభకు ఆ పార్టీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఈనెల చివరిలోపు నాగార్జునసాగర్ లో జరిగే జనగర్జన సభకు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు ఆ పార్టీ శ్రేణులు వెల్లడిస్తున్నారు.

మొదటి వారంలో రాహుల్ పర్యటన

నవంబర్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారు. రెండో విడత కాంగ్రెస్ బస్సు యాత్ర ఈనెల 28న ప్రారంభం కానుండగా పాదయాత్ర ఉమ్మడి జిల్లా నుంచి వెళ్లేలా నాయకుల ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ బలంగా ఉన్న ఈ జిల్లాలో రాహుల్ పర్యటన జరిగితే పార్టీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు భావిస్తున్నారు అందులో భాగంగా హుజూర్నగర్ కోదాడ నల్గొండలో ఎక్కడో ఒక చోట రాహుల్ సభ ఉండేవిధంగా జిల్లా కాంగ్రెస్ నేతలు కార్యచరణ సిద్ధం చేస్తున్నారు.

క్షేత్రస్థాయి సమావేశంలో బిజీగా వామపక్షాలు

చట్టసభల్లో ఈసారి ఎలాగైనా అడుగుపెట్టాలని లక్ష్యంతో ఉన్న వామపక్షాలు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్ తో పొత్తులో భాగంగా మిర్యాలగూడ లో సిపిఎం, మునుగోడులో సిపిఐ పోటీ చేయాలని భావిస్తుంది. సిపిఎం కు మిర్యాలగూడ స్థానాన్ని ఇవ్వాలని కాంగ్రెస్ ఒప్పుకోవడంతో ఇప్పటికే ఆ పార్టీ క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సమావేశంలో జరిపి ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. గ్రామాలు, వార్డుల వారిగా శాఖ, ప్రజా సంఘాల సమావేశాలు విస్తృతంగా సమావేశాలు జరుపుతున్నారు. నేడు మిర్యాలగూడ లో ఆ పార్టీ నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నారు ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారు. ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వెళ్లాలని భావించి ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తున్నారు. మునుగోడు లో సిపిఐ ఇప్పటికే అనేకమార్లు సమావేశాలు జరిపి కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. పొత్తులో మునుగోడు స్థానాన్ని సిపిఐకి కేటాయించాలని, లేకుంటే ఒంటరిగా పోటీ చేస్తామని కాంగ్రెస్ కు అల్టిమేటం జారీ చేశారు. ఎలాగైనా ఈసారి మునుగోడు నుంచి సిపిఐ పోటీ చేయాలని గట్టి పట్టుదలతో ఉంది. ఆ దిశగా రాష్ట్ర నాయకులు ఇప్పటికే సమావేశంలో పాల్గొంటున్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు నాయకుల అడ్డ...తుంగతుర్తి గడ్డ

- తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం జీవితం నేటి మహిళామణులకు ఆదర్శప్రాయం



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమాలు, అందులోనూ సాయుధ పోరాటాలలో పాల్గొన్న ప్రముఖ మహిళల్లో మల్లు స్వరాజ్యం అగ్రభాగంలో నిలుస్తారు. అటు దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంతో పాటు, ఇటు నిజాం నవాబు అరాచకాలకు ఎదురొడ్డి నిలిచారు మల్లు స్వరాజ్యం. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం ది కీలక పాత్ర.13 సంవత్సరాల చిరుప్రాయంలోనే నిజాం భూస్వామ్య వ్యతిరేక ఉద్యమంలోకి దిగిన మల్లు స్వరాజ్యం పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పోరాడారు. పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనే అయినా, అదే భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరు సాగించారు.లిలినిజాం అరాచకాలను ఎదిరించిన స్వరాజ్యం,10 ఏండ్ల వయస్సులోనే మాక్సిమ్ గోర్కి రచించిన నవల "అమ్మ" ను చదివి స్ఫూర్తి పొంది కమ్యూనిస్టు పార్టీలో చేరారు మల్లు స్వరాజ్యం. నిజాం కాలంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటంలో పాల్గొన్నారు. వ్యవసాయ భూములను తమ గుప్పిట్లో పెట్టుకుని నిజాం రాజు, ఆయనకు సహకరించే దేశ్ముఖ్ లు రైతుల మీద దౌర్జన్యాలకు పాల్పడుతూ, వారి శ్రమను దోచుకుంటుంటే చూసి సహించలేక 13 ఏళ్ల వయసులోనే మల్లు స్వరాజ్యం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నేతృత్వంలో సాయుధ పోరాటంలోకి దిగారు.తెలంగాణలోని పల్లె పల్లెకు తిరిగి నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచారు. నైజాం పోలీసులు, భూస్వాముల ప్రైవేటు సైన్యాలను హడలెత్తించేలా గెరిల్లా పోరాటంలో పాల్గొన్నారు. తుపాకులు చేత పట్టుకొని అజ్ఞాతంలో ఉంటూ పోరాటం సాగించిన మల్లు స్వరాజ్యం. తనలాంటి ఎందరో మహిళలకు ఈ పోరాటంలో శిక్షణ ఇచ్చారు అప్పట్లో ఆమెను పట్టిస్తే పదివేల రూపాయల నజరానాను ప్రకటించింది నిజాం ప్రభుత్వం. పాటలు కట్టి ప్రజలను చైతన్యవంతులు చేయడం, భూస్వాముల గడీలపై దాడులు చేయడం, ధాన్యాన్ని పేదలకు పంచడం, గ్రామాలను విముక్తి చేసి, భూములను రైతులకు పంచి ఇవ్వడం లాంటి కార్యక్రమాలలో మల్లు స్వరాజ్యం పాల్గొన్నారు. రైతులను మహిళలను గిరిజనులను ఏకం చేసి గెరిల్లా పోరాటం చేశారు. ఆమె బాణీ కట్టిన "ఉయ్యాలో ఉయ్యాలా" పాట ఉద్యమాన్ని ఉధ్రుతలూగించింది.

ప్రజాప్రతినిధిగా మల్లు స్వరాజ్యం

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తరపున నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి మల్లు స్వరాజ్యం రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978,1983 లో గెలుపొంది తుంగతుర్తి ఎమ్మెల్యేగా పనిచేశారు. రజాకార్ల వ్యతిరేక ఉద్యమ సమయంలోనే తనతో పాటు పోరాటంలో పాల్గొన్న సహచరుడు మల్లు వెంకటనర్సింహారెడ్డిని 1954లో స్వరాజ్యం వివాహం చేసుకున్నారు.వీరికి ముగ్గురు సంతానం (ఇద్దరు కుమారులు గౌతమ్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, కుమార్తె కరుణ).

అగ్రవర్ణాలైనా..... పేదల కోసమే!

మల్లు స్వరాజ్యం పుట్టినిల్లు,మెట్టినిల్లు రెండు కూడా అగ్రవర్ణాలకు చెందినవే అయినప్పటికీ భావాలన్నీ పేద ప్రజల చుట్టూ పెనవేసుకుపోవడం గొప్ప చారిత్రాత్మకంగా పేర్కొనవచ్చు. తామంతా గొప్ప కులంలో పుట్టామనే గర్వం మాటల్లో, నడవడికల్లో కానీ ఏమాత్రం కూడా కనపడదు.ఎంతో గంభీరమైన ముఖవర్చస్సుతో పట్టు పరుపులు, పట్టు బట్టలు, ఉయ్యాలలు, రాజమకుటంతో ఉండే కుర్చీలో కూర్చొని ఇష్ట రకాలైన భోజనాలతో గడిపే వారిలో అవేమీ కనిపించవు. వారంతా ఎక్కడికి వెళ్లినా పేదోడి ఇంటనే పచ్చళ్ళు, కారం, పెరుగుతో భోజనాలు చేయడం, నేలపై చాప వేసుకుని పడుకోవడం వారి గొప్పతనానికి నిదర్శనం.

కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధిస్తా



- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచి విజయం సాధిస్తానని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. గురువారం చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడారు. టీపీసీసీ హామీతోనే మునుగోడు నుంచి బరిలో నిలుస్తానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మనసు మార్చుకొని మునుగోడులో తనకు సహకరించి గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజల మధ్యనే ఉన్న తనను కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం గుర్తించి తనకే టిక్కెట్ ఇస్తుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి రావడం తనకు మరింత బలం చేకూరిందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులాంటివారితో పోటీపడే స్థాయి రాజగోపాల్‌రెడ్డిది అన్నారు. మునుగోడు తనకు వదిలేసి తన విజయానికి సహకరించాలని రాజగోపాల్‌రెడ్డికి విజ్ఞప్తిచేశారు. మునుగోడు ఉప ఎన్నిక సమయంలో పాల్వాయి స్రవంతి గెలుపు కోసం అహర్నిషలు కృషిచేసిన తనకు టిక్కెట్ ఇవ్వవద్దంటూ ఢిల్లీలో పైరవీలు చేస్తుందని ఆరోపించారు. రాజగోపాల్‌రెడ్డి సహకారం, సీపీఐ(ఎం), సీపీఐ మద్దతుతోనే తాను పోటీ చేస్తానని తెలిపారు. రెండో జాబితాలో తనకు టిక్కెట్ ఖాయమవుతుందని, కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల, బ్లాక్, మున్సిపాలిటీ అధ్యక్షులు, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, చలమల్ల నర్సింహారెడ్డి, ఎమ్‌డి.గఫూర్, సుర్వి నర్సింహాగౌడ్, కోడి గిరిబాబు, వాంకుడోతు బుజ్జి, మన్నె నర్సింహారెడ్డి, కొమ్ము బిక్షం, చెరుకు సత్యనారాయణ, ఏపూరి సతీశ్, పందుల రాజేశ్‌గౌడ్, అనిత, ముద్దం నర్సింహాగౌడ్, ఢిల్లీ చంద్రకళ, రాచకొండ భార్గవ్ పాల్గొన్నారు.

ఐక్యంగా కాంగ్రెస్ గెలుపునకు కృషి చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు రాజీనామా చేసి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన గ్రామ మాజీ సర్పంచ్ గెగ్గలపల్లి యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాకులరాపు బిక్షం రెడ్డి, వార్డు సభ్యులు గోగ్గేలపల్లి అశోక్ రెడ్డి బందెల నగేష్, మాజీ ఉపసర్పంచ్ గోగ్గేలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ బందెల గణేష్, నాయకులు పబ్బు కృష్ణ, పొలిమేర శేఖర్, మేడబోయిన ధనుంజయ, బీఆర్ఎస్వి గ్రామ శాఖ అధ్యక్షులు బందెల వీరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వర్లు, మత్స్య సంఘం అధ్యక్షులు నూతి గణేష్, ట్రాన్స్పోర్ట్ సంఘం అధ్యక్షులు మేడి సైదులు వీధితోపాటు పలువురికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఐక్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని ఆయన సూచించారు.



బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఈనెల 29న ఆలేరు పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకి, పెద్ద ఎత్తున ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సీఎం కేసీఆర్ బహిరంగ సభ జరిగే సభాస్థలి, హెలిప్యాడ్ దిగే ప్రదేశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతిగా దేశంలోనే రైతులకు రైతుబంధు, రైతు బీమా లాంటి ఎవరు ఊహించని పథకాలను తీసుకొచ్చి, రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అంధకారంలో ఉంటుందన్న వారందరి నోరు మూయించి, 24 గంటల ఉచిత కరెంటు సాధ్యమని చూపించిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని, అలాంటి వ్యక్తికి ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల కోసం అనుక్షణం ఆలోచించే కెసిఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం కొనసాగడం కోసం ,కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు . కేసీఆర్ మేనిఫెస్టో పేద ప్రజల అభివృద్ధికి 100 శాతం దోహదపడుతుందని అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీలు ఎవరు నమ్మరని, కర్ణాటక రాష్ట్రంలోనే నమ్మి మోసపోయామని కర్ణాటక రైతులు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, ఆలేరు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రే. వెంకటయ్య, ముట కొండూరు వైస్ ఎంపీపీ, ఇల్లెందుల. మల్లేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక. నాగరాజు, కొండల్ రెడ్డి, రమణారెడ్డి, బీజీని మధు, జూకంటి వెంకటేష్, లక్ష్మీ నరసయ్య, కందుల వినయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తనకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం ప్రజలు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రాజపేట మండలం నమిలే, ఆత్మకూరు మండలం పల్లెపహాడ్, రేపాక, బొమ్మలరామరం మండలం బ్రాహ్మణపల్లి నుండి బిఆర్ఎస్ బిజెపి పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలన రహజాకర్ల రాక్షతత్వాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత ,రాజపేట మండల అధ్యక్షుడు నమిల మహేందర్ ,నాయకులు బుడిగ పెంటయ్య ,తదితరులు పాల్గొన్నారు. లిగుట్టలో కొనసాగుతున్న బీర్ల అనిత ప్రచారంలి యాదగిరిగుట్ట పట్టణం లో ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య భార్య బీర్ల అనిత ప్రచారం గురువారం కూడా కొనసాగింది.పట్టణంలోని గుండ్లపల్లిలో ఆమె ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఆలేరు నియోజకవర్గంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు చేశామన్నారు.రాబోయే ఎన్నికల్లో బీర్ల ఐలయ్యకు ప్రజలు బ్రహ్మారదం పట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో గుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్ ,బిట్టు సరోజ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ నెల 29 మరియు 30 తేదీలలో హైదరాబాదులో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం తిరుమలగిరి మండల కేంద్రం లో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ మహాసభల్లో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పట్ల చర్చించి పోరాట కార్యక్రమాన్ని రూపొందించుకుంటున్నామని,ఈ మహాసభలకు జాతీయ నాయకుల హాజరవుతున్నారని మహాసభల విజయవంతానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పయాజ్, తిపిరాల శ్రీకాంత్,ముత్యాల యాకస్వామి, మల్లయ్య, సత్తయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ -హుజూర్‌నగర్

అధికారులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని అధికారులు తమకు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గురువారం పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్‌లో పోలీస్ రెవెన్యూ అధికారులతో ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సమావేశంలో కలెక్టర్‌తో పాటు ఎస్పీ రాహుల్ హెగ్డే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల టీములపై 24 గంటలు నిఘ ఉంటుందన్నారు .ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 113 కేసుల్లో రూ.3కోట్లా 43 లక్షల సీజ్ చేసినట్టు తెలిపారు. సరియైన ఆధారాలు చూపించిన వారికి గ్రీవెన్స్ కమిటీ 77 కేసులలో ఒక కోటి 74 లక్షల రూపాయలు తిరిగి ఇచ్చిందన్నారు. ఎక్సైజ్ దాడుల్లో 30 వేల 99 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పలువురు పై కేసులు పెట్టడం జరిగిందన్నారు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు .సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సతీష్ కుమార్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఎక్సైజ్ సివిల్ పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

NOTICE U/O 21 R65 OF CPC
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT NALGONDA
E P No. 29 OF 2021
IN
OS No.158 OF 2013

Between: -
Anthati Srinu S/o Yellaiah, Age: 46 Years, Occ: Business, R/o H No 3-8-55, Suryapet Town of Nalgonda District. Now it is under Suryapet Town and District.
....Petitioner/Plaintiff
And
Vuppunuthala Mallaiah and two others ....Respondents/JDRS

NOTICE TO RESPONDENTS/JDRS 1-3

To
1 Vuppunuthala Mallaiah S/o Saidulu, Age: 51 Years, Occ: Employee, R/o H No 6-3-736, Gandhi Nagar, Nalgonda Town and Mandal of Nalgonda District.
2. Smt Vuppunuthala Saraswathi W/o Mallaiah, Age: 40 Years, Occ: Household, R/o H No 6-3-736, Gandhi Nagar of Nalgonda Town and Mandal of Nalgonda District.
3. Vuppunuthala Saidulu S/o Muthaiah, Age: 65 Years, Occ: Business,R/o H No 6-1-67/1, Near Saibaba Temple, Suryapet Town and Mandal of Suryapet District/ Nalgonda District

Whereas you have failed to sati sfy a Decree Passed against you on the **10 th December 2019, in OS No 158 of 2013** in favour of **Decree Holder** for **Rs 09,04,627-00:** It is ordered that you, the said JDr-1 be and you are hereby, prohibited and restrained, until the further order of this court, from transferring or charging the prope rty specified in the schedule her eunto annexes, by sale, gift or otherwise and that all persons be and that they are her eby, prohibi ted from receiving the same by purchase, gift or othe rwise. **It is also ordered that to take notice of that the date fixed for settling the Terms of the Procla mation of Sale U/O 21 R65 of CPC and you should attend Court on 02-11-2023.**

SCHEDULE PROPERTY

The Municipal Bearing No 6-3-736, Comprising total Area as per Plan **300.00 Sq. Yards in Sy No 1257, Ward No 6, Block No 3, Situated at Gandhi Nagar, Nalgonda Town and District-TS & within the following boundaries as follows**
North : Plot of others,
South : 30 Feet Road,
East : Plot of others and
West : 30 Feet Road.
(By Orders of the Hon'ble Court)
Sd/-
GATTU KRISHNA REDDY
ADVOCATE,NALGONDA.
Cell No.9396610236.
Place: Nalgonda,
Date: 29-08-2023.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Smt. Jella Renuka, W/o. Jella Ganesh, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. **All that the Open Plot, in Survey No.173/I, admeasuring 242 Sq.yards or 202.36 Sq.mtrs, Situated at Thanedar Palli Village, Gurrampode Mandal. Nalgonda District and Bounded as follows:**
NORTH : House of V.Anjaiah
SOUTH : House of J.Kondal
EAST : 25-0 feet Wide Internal Road
WEST : Land of J.Anaiah
towards security for the loan availed by her. If any person or persons having any claim, right. title or interest in the above said property may approach the undersigncd within 7 days from the date of this publication or else our clinet will proceed with thc transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

పదవ తరగతి మెమో పోయినది

దీరావత్ గంగోత్రి తండ్రి: బాలు,గ్రామం: మంగళ్‌దుబ్బతండా, మం॥ దామరచర్ల, నల్లగొండ జిల్లాకు చెందిన పదవ తరగతి మెమో నెం.**1929121006** గలది ఇంటి నుండి మిర్యాలగూడకు ఆటోపై వస్తుండగా పోయినది.దొరికినవారు సెల్:**9652865496** కు తెలియజేయగలరు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE, AT NALGONDA
O.S.No. 450 of 2023

Between:-
Smt.Kanala Madhavi And others
.....Plaintiffs
And
1. The Tahsidlar Nalgonda Revenue Mandal, Nalgonda District, at Nalgonda
2. All Concerned
.....Defendants

To
D-1 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs & Successors of Deceased Kanala Damoder Reddy who died intestate on 16-05-2023 in respect of the Suit Schedule Property and the suit is stands posted to 14/11/2023. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on **14/11/2023 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Open House Plot No.215, in Sy.Nos.785, 786 and 787 inside Residential Zone, Comprising total area as per Plan 200 Sq.yards, situated at Ward No.1, Block No.5, MIG Houses, Nalgonda Town and District, Telangana State and bounded by:
NORTH : 30' feet wide Road **SOUTH** : Plot No.222 **EAST** 30' feet wide Road **WEST** : Plot No.216

(BY ORDER OF COURT)
Sd/-
M/s.M.Ramesh, Md.Nazimuddin, Advocates, Hyd.
Counsel for the Plaintiffs

విభజన హామీలను అమలు చేయని బీజేపీకి

తెలంగాణలో పర్యటించే నైతిక హక్కు లేదు

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా జిల్లా కేంద్రంలో పొర్లు దండాలు పెట్టిన బీజేపీ గెలుపు అసంభవం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సూర్యాపేటలో పొర్లు దండాలు పెట్టినా బీజేపీ గెలవదని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతున్నారని, ఏం మొఖం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ కేంద్ర నాయకులు పర్యటిస్తారని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, ఎన్‌టీపీసీసీకి 4 వేల మెగావాట్ల విద్యుత్, కాజీపేట కోజ్ ఫ్యాక్టరీ,నింజు, ఐటీఐఆర్, కృష్ణా జలాల నీటి పంపకం, తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన మెడికల్ కళాశాలలు, ఫార్మా,నింజు, రైల్వే స్టేషన్ ల,వంటి హామీలు కేంద్ర ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. అలాగే పోలవరం తరహాలోని గోదావరి లేదా కృష్ణానదుల పై ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. ఇవే కాక మరెన్నో వనరులు తెలంగాణకు రావాల్సి ఉందన్నారు. ఎలాంటి నిర్దిష్టమైన కార్యాచరణ లేకుండా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే నైతిక అర్హత బీజేపీ నేతలకు లేదన్నారు. తెలంగాణ పర్యటనకు



వచ్చే ముందు ఇవ్వవలసిన అంశాలపై నిర్దిష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది పాటు రైతులు పోరాటం చేయడం మూలంగా రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఈ ఒక్క హామీని నేటికీ అమలు చేయలేదన్నారు. ఎం యస్ స్వామినాథన్ సిఫారసును అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కారు చౌకగా అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను మొత్తం కట్టబెడుతుందన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా కార్మిక చట్టాలను మార్చి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ ఎంపీపీ దంపతులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా లేఖను గురువారం బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కు ఫ్యాక్స్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా నకిరేకల్ లో ఎంపీపీ దంపతులు విలేకరులతో మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి మండలంలోని మంగళపల్లి ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. నాటినుండి మండల ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ కోసం తాను, తన భర్త గంగాధర్ రావు సేవకులుగా పనిచేశామన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నందుకు మాకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓర్వలేకపోయారన్నారు. అధికారిక కార్యక్రమాలకు సైతం ప్రోటోకాల్ పాటించకుండా కక్ష సాధింపు చర్యలు చేయడం, అధికార పార్టీ ఎంపీపీగా ఉన్న ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చారని పేర్కొన్నారు. తమ అభిప్రాయాలనం పట్టించుకోకుండా, తమను సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్నారు. నా వెంట ఉన్న నా అభిమానులపై కూడా కేసులు పెట్టి వేధించినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. పేరుకే అధికార పార్టీ ప్రజా ప్రతినిధిగా ఉన్న కూడా అన్ని అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. కనీసం మహిళా ప్రజా ప్రతినిధినన్న గౌరవం కూడా ఇవ్వలేదన్నారు. ఆత్మ అభిమానాన్ని చంపుకొని బిఆర్ఎస్ పార్టీలో కొనసాగలేమని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ అనుచరులు అభిమానులతో పూర్తిస్థాయి సంప్రదింపులు జరిపిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Mandali Niraja. W/o. Mandali Lingaiah,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the Open Plot, in Survey No.61/1/1/2, admeasuring 242 Sq.yards or 202.36 Sq.mtrs, Situated at Mulkala Palli Village,Gurrampode Mandal, Nalgonda District and Bounded as follows:-
NORTH:Internal C.C. Road
SOUTH:Gurrampode to Nampalli P.W.D. Road
EAST:House of Mandali Ushaiah
WEST:Land of P.Achari
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S. SRINIVAS RAO
A. SUPRIYA
ADVOCATES
H.No. 2-19/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500039
Cell: 9948104019

కర్ణాటకలో కాంట్రాక్టు కోసమే కాంగ్రెసులో చేరుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



- నాకు అభివృద్ధి కోసం పదవి అవసరమైతే.. కోమటిరెడ్డి కేమో కాంట్రాక్టర్ల కోసం పదవి కావాలి..
- 5 వందల 70 కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన నాకు మరోసారి అవకాశం ఇవ్వండి...
- కాంట్రాక్టర్ల కోసం పార్టీలు మారే వారిని గెలిపించుకుంటే మళ్లీ దోస పడతారు...
- బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి..



నవతెలంగాణ-మునుగోడు..

మునుగోడు నియోజకవర్గ ప్రజలను మాయ మాటలు చెప్పి డబ్బుల సంచులతో వచ్చి సొంత డబ్బులతో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ 18 వేల కోట్ల కాంట్రాక్టు కోసం బిజెపికి మునుగోడు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఆరు నెలలు గడవకముందే కర్ణాటకలోని కాంట్రాక్టు కోసం కాంగ్రెస్ చేరుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మళ్లీ మోసం చేసేందుకు వస్తే మునుగోడు నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు గురువారం మునుగోడు మండలంలోని చౌటుప్పల్ రోడ్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అనగానే కాళ్లు చేతులు వంకర్లు పోయి ఫ్లోరోసిస్ తో బాధపడుతున్న ఈ ప్రాంత ప్రజల సమస్యలు పోవాలంటే తెలంగాణ రాష్ట్రం వస్తేనే సాధ్యమవుతుందని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు నియోజకవర్గం లోనే మొట్టమొదటిగా మిషన్ భగీరథ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించి రాష్ట్రంలోని ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ నీటిని అందించి ఫ్లోరోసిస్ ను తరిమికొట్టిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు . మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నాకు పెదవి అవసరమైతే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేమో తమ సొంత ప్రయోజనాల కోసం , కాంట్రాక్టర్ల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు పదవి కావాలి అని అన్నారు . రాజగోపాల్ రెడ్డి మాయమాటలు నమ్మి మునుగోడు ప్రజలు మోసపోయినందుకు నాలుగేళ్లు నియోజవర్గ ప్రజలకు గోస తప్పలేదని అన్నారు . అదృష్టం గా మునుగోడు ప్రజలకు ఉప ఎన్నిక వచ్చినందుకు ఎమ్మెల్యే గా గెలిపించిన వెంటనే మునుగోడు నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కేటీఆర్ , జగదీశ్వర్ రెడ్డి సహకారంతో 5 వందల 70 కోట్ల నిధులు తెచ్చి ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా గెలిచిన నుండి ఇంటి వద్ద ఉండకుండా అభివృద్ధి కోసం అడుగులు వేశానని అన్నారు. నా జన్మంతా మునుగోడు అభివృద్ధి కోసమే ధారా పోస్తానని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టుల అన్నింటిని పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ఆ నీటితో ఈ ప్రాంత ప్రజల కాళ్ల కడగడమే తన కోరిక అని అందుకు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను ప్రాధేయపడ్డాడు.

2018 ఎన్నికల్లో మాయ మాటలతో ప్రజలు మోసపోయి రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తే ఏనాడు ఈ ప్రాంత ప్రజల కోసం అందుబాటులో ఉండలేదని, కాంట్రాక్టుల కోసమే ఎమ్మెల్యే పదవి అడ్డం పెట్టుకొని తిరిగే వారిని గెలిపిస్తే భూతద్దం పెట్టి ఎతికిన దొరకరని అన్నారు . ఈ నియోజవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత కారు నిండా నిధులు తెచ్చాను కానీ బారెడు నిధులకు మూరెడు సమయం సరిపోకపోవడంతో చేయాల్సిన అభివృద్ధి నీ చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని సభకు వచ్చిన ప్రజలను ప్రాధేయపడ్డారు

మరొకసారి నన్ను ఆశీర్వదించి గెలిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో సస్యశ్యామలం చేస్తానన్నారు.ఈ సభలో విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ స్పీకర్ మధనాచారి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తెలంగాణ రాష్ట్ర కళ్ళు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, భువనగిరి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి నర్సింహ రెడ్డి, జెల్లా మార్కండేయ, కర్నాటి శ్రీనివాసులు, రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం, వీరమల్ల భానుమతి, పాశం సురేందర్ రెడ్డి, ఎంపీపీలు పల్లె కల్యాణి, కర్నాటి స్వామి, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ, నాయకులు బండా పురుషోత్తం రెడ్డి, భవనం శ్రీనివాస్ రెడ్డి, దాడి శ్రీనివాస్ రెడ్డి, పోలగొని సైదులు గౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, ఐతగొని విజయ్, పగిల్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు డుమ్మా కొట్టిన ప్రజాప్రతినిధులు

సంస్థాన్‌నారాయణపురం:గురువారం మునుగోడులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. సీఎం సభకు హాజరు కాని వారిలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,మునుగోడు జెడ్పీటీసీ సభ్యులు నారబోయిన రవి స్వరూప రాణి, నాంపల్లి జెడ్పీటీసీ ఏలుగోటి వెంకటేశ్వర రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కర్నాటి విద్యాసాగర్, నారాయణపురం ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్ల శివ శంకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మర్రిగూడెం మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి గౌడ్, చెరుకు కష్ణయ్య ఎంపిటిసి సభ్యులు, మహమ్మద్ రఫీక్ కోఆప్షన్ సభ్యులు, వనం నిర్మల యాదయ్య ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ చలమల్ల వెంకట్ రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్,ఎంపిటిసి రాజు నాయక్ ,నారాయణపురం సర్పంచ్ సికిలంమెట్ల శ్రీహరి, ఆందోల్ మైసమ్మ గుడి చైర్మన్ సిద్ధిపేట శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య గౌడ్,పిల్లలమర్రి శ్రీనివాస్, బీమా నాయక్ పలువురు సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు,సర్పంచులు ఉన్నారు.

ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కేనపల్లి మీనయ్య, అసోసియేట్ అధ్యక్షులు త్రిపురం భాస్కరరెడ్డి కార్యవర్గ సభ్యులు మారోజు కవిత ల ఆధ్వర్యంలో గురువారం నాగార్జున కాలేజ్ ప్రిన్సిపాల్ ఉపేందర్ ని ఘనంగా సన్మానించారు. ఫోరమ్ వారిచే బి ఎ కోసం ప్రచురించబడిన 6 సెమిస్టర్ లకు సంబంధించిన ఎకనామిక్స్ తెలుగు, ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను డిపార్ట్మెంట్ లైబ్రరీకీ అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఉపన్యాసకులు లక్ష్మన్, నారాయణరావు, హస్రత్ పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాలభివృద్ధి



- టీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు

మిర్యాలగూడ:ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాలు తండాలు అభివృద్ధి జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. గురువారం మండలంలోని జాలుబాయ్ తండా,రాయిని పాలెం, ముల్కలకాల్వ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలకు మార్చి అన్నిరంగంలో కేసీఆర్ అభివృద్ధి పరిచారన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేసినట్టు తెలిపారు. రోడ్డు డ్రైనేజీ వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు అందించామని తెలిపారు.బిఆర్ఎస్కు మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళ హనుమంతు రెడ్డి రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను సందర్శించిన మల్టీ జోన్ 2 ఇన్‌స్పెక్టర్ జనరల్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



మల్టిజోన్ -2 ఇన్‌స్పెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం ఐపీఎస్ గురువారం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుట పక్బందీ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఐజి కలెక్టర్, ఎస్పీలను నిఆదేశించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నల్లగొండ కలెక్టరేట్:బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో పట్టణంలోని 35 వార్డు కు చెందిన గుర్రం ధనలక్ష్మి వెంకన్న, 29వ వార్డు కు చెందిన కొమ్ము నాగలక్ష్మి ఆ పార్టీలో చేరారు. వీరితోపాటు, కొమ్ము శంకర్, ముఖ్య కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ తమ వార్డు అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరితే తమ వార్డు అభివృద్ధి చెందుతుంది అనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీలో చేరినందుకు అభినందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 10నుండి 12 మంది కౌన్సిలర్లు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ హయాంలో తమ వార్డులను అభివృద్ధి పరచుకోలేకపో యామని తమకు తెలియజేస్తున్నారని త్వరలో వారు కూడా ఒక్కొక్కరుగా తమ పార్టీలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. కొంతమంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు తమ వార్డులు, పట్టణ అభివృద్ధిని వదిలి వారి సొంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు రాపోలు దత్త గణేష్, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, తలారి యాదగిరి, రాజేందర్ తదితరులు ఉన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడమే లక్ష్యం

- సమస్యలపై గళమెత్తే నాయకులను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడమే లక్ష్యమని, ప్రజా సమస్యలపై చట్ట సభలలో గళం వినిపించే వామపక్ష, ప్రజాతంత్ర వాదులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అధికారంలోకి వచ్చిన బీజేపీ నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని, మతోన్మాదంతో రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ధ్వజమెత్తారు. అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. అమలుకు నోచుకోని పథకాలు ప్రకటించి సొంత కార్యకర్తలకు ఇచ్చి నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. డబ్బు, మద్యం లను నమ్ముకొని ప్రజలను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు పొందాలని చూస్తున్నారన్నారు. అలాంటి పార్టీలకు ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వామపక్ష, ప్రజాతంత్ర వాదులను గెలిపించుకునే ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులను గెలిపించాలన్నారు. కార్యకర్తలు ఈ ఎన్నికలో కష్టపడి పని చేసి ప్రజలను చైతన్య పర్చాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తో రాజకీయ అవగాహన కుదురిందని చెప్పారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వరలక్ష్మీ పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, దేశిరం నాయక్, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, రాంచంద్రు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను ప్రారంభించిన డీపీఎం

నవతెలంగాణ- మాడుగులపల్లి




మండల పరిధిలోని గుర్రప్పగూడెం, ఆగా మోత్కూర్, చిరుమర్తి, పాములపాడు, గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకం ద్వారా డిపిఎం రామలింగయ్య, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ లు కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలకు వచ్చే రైతులు వడ్లను ఆరబెట్టుకుని తాలు లేకుండా దళారులను నమ్ముకుండా రైతులు ఐకెపి కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నిజాముద్దీన్, ఏఈఓ లావణ్య, సీసీలు నాగమణి, నాగయ్య, సంఘ బంధం అధ్యక్షురాలు కొండ ఎల్లమ్మ, పద్మ, అనిత, రేణుక, సర్పంచ్ లు ఆగా ఆఫ్జల్, కర్ర ఇంద్రారెడ్డి, యాతం లక్ష్మి, ఎంపిటిసి కళింగ రెడ్డి, ఆగ మహబూబలి, అవిరెండ్ల నరసింహ, చిత్తలూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నా కోసం కాదు.. ప్రజల కోసమే బతుకుతా..

- అభివృద్ధిని చూడండి... ఆశీర్వదించండి
- ప్రజలే బలం ప్రగతే ధ్యేయం
- చిల్లర రాజకీయాలు చేయను... తాటాకు చప్పుళ్ళకు భయపడొద్దు

నవతెలంగాణ -నకిరేకల్

ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముందుకు సాగుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చి మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొడతానన్న ధీమాతో ఉన్న చిరుమర్తి తో నవతెలంగాణ నకిరేకల్ ప్రతినిధి వై. శాంతి కుమార్ ముఖాముఖి ఇంటర్వ్యూ.



ప్రశ్న : నకిరేకల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటి ?

నకిరేకల్ నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. రూ 1000 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేసినం. నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 1. 23 కోట్లతో రైతు వేదికలు, రూ. 18 కోట్లతో వైకుంఠధామాలు, రూ. 19 కోట్లతో 126 పల్లె ప్రకృతి వనాలు, రూ. 5కోట్లతో 8 పకృతి వనాలు, రూ. 5 కోట్లతో 128 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం.నకిరేకల్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 32 కోట్లతో పనులు ప్రారంభించాం. మరో ఆరు నెలల్లో పూర్తికానుంది. పట్టణంలో రూ. 26 కోట్లతో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు, నార్కట్ పల్లి లో బ్రాహ్మణ వెల్లెం ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు రూ. 200 కోట్లు మంజూరు చేయించి ట్రయల్ రన్ సక్సెస్ అయ్యింది. ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువల పనులు పూర్తయ్యాయి. ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు రూ. 100 కోట్ల మంజూరు చేయించి పనులు ప్రారంభించాం. నార్కట్ పల్లి లో రూ. 16 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నాం. రూ.6 కోట్లతో నకిరేకల్ కాలం వారికుంట మినీ వాటర్ ట్యాంక్ బండ్ మొదటి దశ పనులు పూర్తయ్యాయి.

ప్రశ్న : రానున్న ఎన్నికల్లో ప్రధానంగా ప్రచారాస్త్రాలు ఏవి.

నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఉదయ సముద్రం ప్రాజెక్టు, పిల్లాయిపల్లి ప్రాజెక్టు, నకిరేకల్ లో డిగ్రీ కళాశాల, నార్కట్ పల్లి లో జూనియర్ కళాశాల ఏర్పాటు.. ఇవన్నీ పేద విద్యార్థులకు, పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేశా. కళ్యాణ లక్ష్మి, రైతు బీమా, రైతు బంధు తదితర పథకాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసిన కార్యక్రమాలను చెబుతున్నాం. నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో వివరిస్తుంటే ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.

ప్రశ్న : కెసిఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందంటున్నారు. దీనిపై మీ కామెంట్.

కేసీఆర్ ప్రభుత్వం పై ప్రజలకు ఎక్కడ కూడా వ్యతిరేకత లేదు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో ప్రజలు ఆనందంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కుర్చీలాట. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని గ్రామాలలో బలమైన చర్చ జరుగుతుంది. ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కావాలని కోరుకుంటున్నారు. రౌడీ రాజకీయాలకు, హత్య రాజకీయాలకు స్థానం లేదు అరాచక వాదులకు ఓట్లు వేయరు. నియోజకవర్గం శాంతియుతంగా ఉండాలని ప్రజలు కోరుకుంటుండ్రు.

ప్రశ్న : నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగలేదని ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తున్నారు. దీనిపై మీ స్పందన.

సోయి ఉన్నోళ్లు ఆ మాట మాట్లాడరు. పోయినసారి అన్ని నియోజకవర్గాలకు నిధులు వచ్చినయ్. నీవెందుకు తీసుకురాలే. రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడటం తప్ప అభివృద్ధి పై దృష్టి పెట్టలేదు. ఇవాళ నేను కష్టపడి తీసుకొచ్చిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలుసు. నేను ఏం చేసినన్నది ప్రజలు గుర్తుపడతారు. నీవు గుర్తుపట్టాల్సిన అవసరం లేదు. ప్రజలు ఆలోచిస్తుండ్రు నీ విధానం, ఏజెండా ఏంది.. నా విధానం ఏంది అన్నది ప్రజలకు తెలుసు.

ప్రశ్న : ఐటిపాముల ప్రాజెక్టుకు సంబంధించి జీవో కాపీ నేను తీసుకొచ్చానని ప్రత్యర్థి అంటుండు. దీనిపై మీ సమాధానం

2017లో నీవు జీవో కాపీ తీసుకొచ్చిన%శీ%ట్టున్నావ్. ఆ జీవో కాపీని ప్రజల ముందు పెట్టు. మాయమాటలు చెప్తే ఎవరింటరు. కష్టపడి జీవో తీసుకువచ్చింది నేను. పనులు ప్రారంభించాం. చిత్తశుద్ధితో, విశ్వాసంతో రైతుల కోసం పనిచేస్తున్నాం. పొద్దున లేస్తే అబద్దాలు చెప్పడం అలవాటు కదా.. నీలాంటి వ్యక్తులను ఎవరు నమ్మే పరిస్థితి లేదు. అబద్దాలతో కమ్మిస్తే కమ్మిపోతాయా..

ప్రశ్న : ఈ ఎన్నికల్లో ప్రధానంగా మీకు ప్రత్యర్థి ఎవరిని భావిస్తున్నారు.

అసెంబ్లీ ఎన్నికలలో నాకు ప్రత్యర్థి ఎవరూ లేరు. ప్రజలను నమ్ముకున్న. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి ల సహకారంతో చేసిన అభివృద్ధి పనులు, నా ఎజెండాను నమ్ముకుని ముందుకు పోతున్న. ప్రజలు నన్ను దీవిస్తరు. మంచి మెజార్టీతో గెలిపిస్తరు.

ప్రశ్న : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలు ఏమన్నా తీసుకున్నారా ?

నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించేందుకు ఐటి రంగంలో చాలా పెట్టుబడును పెట్టినం. నల్లగొండ కు ఐటి హబ్ తీసుకొచ్చాం. సూర్యాపేట కు ఐటీ హబ్ వస్తుంది. మెడికల్ కాలేజ్ తీసుకొచ్చాం ఎంతోమందికి అవకాశం కల్పిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ ఏ ఉద్యోగాలను ఇచ్చిందో యువతకు తెలుసు. ఉద్యోగాలు ఇవ్వలేని కాంగ్రెస్ ఎన్నో మాయమాటలు చెప్తుంది. యువత వాటిని నమ్మరు.

ప్రశ్న : నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి

ఈ నాలుగున్నరెండ్ల కాలంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను బ్రహ్మాండంగా చేసినం. ప్రత్యర్థి వర్గం చేస్తున్న మాయ మాటలు నమ్మవద్దు. ప్రజలే నా ఆశ. నా శ్వాస. వారి కోసమే బతుకుతా.. చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించండి. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తాటాకు చప్పుళ్లకు భయపడొద్దు. ప్రజలు చాలా తెలివైన వారు. గతంలో ఏం జరిగింది. ఇప్పుడు ఏం అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని గమనిస్తున్నరు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని మాయమాటలు చెప్పినా నమ్మరు. పనిచేసే నాయకుడిని, అభివృద్ధి చేసే నాయకుడిని ప్రజలు కోరుకుంటుండ్రు.రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే. పెండింగ్ లో ఉన్న పనులను కచ్చితంగా పూర్తి చేసుకుందాం. వెజ్, నాన్ వెజ్ మార్కెట్, వంద పడకల ఆసుపత్రి, ఐటిపాముల ప్రాజెక్టు, ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుందాం.

గ్రామీణ ప్రాంతాలభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అధికార వికేంద్రీకరణతోనే సాధ్యమని గిరిజన తండాలను,గూడాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కుతుందని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. గురువారం వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో రెండవ రోజు నంబాపురం,పెద్దగట్టు, పెద్ద గుమ్మడం, చింతల్ తండా, పుట్టంగండి, వద్దిపట్ల, నక్కల పెంట తండా, మల్లాపురం, యర్రగుంట తండా, అజ్మాపురం గ్రామపంచాయతీలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రస్తుతం అమలవుతున్న రైతుబంధు,ఆసరా పింఛన్ల పెంపుతో పాటు వచ్చే ఎన్నికల్లో అదనంగా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా, సౌభాగ్య లక్ష్మి, చౌకధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ,బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పలు గ్రామాలకు చెందిన వివక్ష నాయకులు పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్, ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వై. వల్లపరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,రేటినేని ముత్యంరావు, మాధవరావు ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో ఎంజీయూ విద్యార్థులు రాణించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎంజీయూ విద్యార్థులకు అన్ని క్రీడా సౌకర్యాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తుందని, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో రాణించాలని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి కాంక్షించారు. 2023-24 విద్యా సంవత్సర స్పోర్ట్స్ క్యాలెండర్ ను గురువారం యూనివర్సిటీలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మొత్తం 20 కేటగిరీల్లో, పురుషులకు 19, మహిళలకు 15, మొత్తం 34 అంశాల్లో పోటీలు నిర్వహించి, అంతర కళాశాల, అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 27 నుండి జనవరి 8 2024 వరకు పోటీలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓ ఎస్ డి ఆచార్య అల్వాల రవి, ఈసీ మెంబర్ డా ఆకుల రవి, స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కె అరుణప్రియ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా మద్దిలేటి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా మురళి పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపిస్తాం



- ఇంటింటికిబీఆర్ఎస్ ప్రచారం ప్రారంభించిన జూలకంటి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ సూర్యాపేట నియోజకవర్గం అభ్యర్థి, జగదీష్ రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి అన్నారు. ఇంటింటిక్టి ప్రచార కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి జగదీశ్ రెడ్డి ని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరంమండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్ రెడ్డి, మిర్యాల గోవింద రెడ్డి, అంజిరెడ్డి, ఏర్పుల నగేష్, బుర్రి నవీన్, వడ్డేపల్లి రాములు, కోడి వెంకన్న, శిగ వెంకన్న, శిగ లక్ష్మయ్య, జె జె ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

మేడిగడ్డ కుంగిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



మేడిగడ్డ పిల్లర్ కుంగిన ఘటనపై సమగ్ర విచారణ జపాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ మానసపుత్రికైన కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజి 20వ పిల్లర్ కుంగుబాటుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నాణ్యతా లోపాల వల్ల నష్టం,తదితర వాస్తవాలను ప్రజలకు బహిర్గతం చేయాలని,డ్యాం సేఫ్టీ అధికారుల నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. ఇంత భారీ స్థాయిలో బ్యారేజికి నష్టం జరిగినా ఇప్పటివరకు ప్రభుత్వం నుండి గానీ,ఇంజనీర్లు వైపు నుండి గానీ వాస్తవాలు బ్కెట పెట్టడం లేదు.మొత్తం ప్రాజెక్టు పూర్తి కాకముందే జరిగిన భారీ నష్టంపై సమగ్రమైన విచారణ జరిపి, వాస్తవాలను తెలియజేయడంతో పాటు నష్టానికి బాధ్యులు ఎవరో ప్రకటించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'మంత్రి జగదీశ్‌రెడ్డిని గెలిపించాలి'

నవతెలంగాణ-పెన్‌పహాడ్



బీఆర్ఎస్ ప్రభుత్వానికి, మంత్రి జగదీశ్‌రెడ్డిని మూడవసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోని వివరిస్తూ జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ రేవతి పరంధాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల నాగార్జున, పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్, మాజీ సర్పంచ్ సిహెచ్ నారాయణరెడ్డి, మండల రైసస అధ్యక్షుడు పొదిల నాగార్జున, మామిడి వెంకటయ్య, సైదులు, నాగయ్య, వెంకన్న, జానయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

నవతెలంగాణ- కోదాడరూరల్



గుడిబండ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుక్కడపు నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి పెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఈర్ల నరసింహారెడ్డి, కుక్కడపు నాగరాజు, ఎస్కే హసన్ అలీ, ఎస్కే రఫీ, నరవోత్తమరెడ్డి, సిద్దు, ఎం శ్రీను, బంగారు ,వీరబాబు, వెంకటరెడ్డి ,గాయం వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తాం



బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

నవతెలంగాణ-చివ్వేంల

బహుజన రాజ్యం సాధించడమే లక్ష్యంగా పని చేస్తూ బీఎస్పీ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ముఖ్య మంత్రిని చేస్తామని బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. గురువారం మండ లంలోని రాజు తండ, లక్ష్మణ్ నాయక్ తండ, తో పాటు వివిధ గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 500కార్యకర్తలు, నాయకులు జానయ్య యాదవ్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల బ్రతుకులు ఏమీ మారలేదన్నారు. బీఎస్పీ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేయాలనానరు. ఈ కార్యక్రమాలలో బోడపట్ల శ్రీను,గడ్డం సైదులు,సురేష్,రాజు,సుమన్, కుంభం వెంకన్న, స్వరూప, అనసూర్య పాల్గొన్నారు.

పంటనష్టపరిహారం ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల కేంద్రంలోని ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించిన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్ ఆయన మాట్లాడుతూ రైతులు బోర్లు బావులు చెరువులు కింద రైతులు వరి నాటు వేసుకొని ఎకరానికి కనీసం 50 వేలు పెట్టుబడి పెట్టి తీరా నోటికి అందే ముందు నీరు అందకపోవటం వల్ల వరి పొలాలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా రైతులకు ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడం వలన రైతుల శ్రీరంగ నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సాగర్ నీరు విడుదల చేశామని పది రోజులు విడుదల చేసి చెరువులు నింపకుండా 8 రోజులు కాలువలకు నీళ్లు వదిలినారు ఇప్పటికైనా ప్రభుత్వం చెరువులకు ప్రత్యేకంగా ఫిడర్ ఛానల్ ఏర్పాటు చేసినట్లయితే సాగర్ సాగర్ నీళ్లు వచ్చినప్పుడు అయితే చెరువులు నింపితే ఆ యొక్క పదిహేను రోజులు వాటి కింద ఉన్న వరి పొలాలు నీరు ఉంటాయి కదా అని అన్నారు డ్యామ్ లో 5 00 30 అడుగుల నీరు ఉంచుకొని కనీసం వారం రోజులు కూడా నీరు ఎందుకు విడుదల చేయట్లేదని అన్నారు వెంటనే నీరు విడుదల చేసి రైతన్న ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు నాయకులందరూ ఓట్ల కోసం తిరగడం తప్ప రైతుల కోసం మాట్లాడే నాయకుడే లేడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్కే హుస్సేన్ కృష్ణారెడ్డి నరసయ్య సీతారాములు శ్రీనివాస్ మల్లారెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు

కేసీఆర్ పాలనలోనే గ్రామాలభివృద్ధి

ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-మునగాల



కేసీఆర్ పాలనలోనే గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మునగాలలో బీఆర్ఎస్ గ్రామ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్న కాం గ్రెస్ పార్టీ అభ్యర్థికి తగిన విధంగా బుద్ది చెప్పాలని పిలుపు నిచ్చారు. ఖాళీసూట్ కేసును చేతబట్టుకొని రాజకీయాల్లోకి వచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి వేలాది ఎకరాల భూములు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. మునగాల మండలం నర్సింహుల గూడెంలో హత్యా రాజకీయాలను ప్రొత్సహించింది ఎవరని నిలదీశారు. నారాయణ గూడెం కలకోవ గ్రామాల్లో దాడులు దౌర్జన్యాల కు పాల్పడింది మీరు కాదాని ప్రశ్నించారు.కోదాడ మాజీ ఎమ్మెల్యేలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వేనేపల్లి చందర్ రావులు కోదాడ లో పేకాట క్లబ్బులు. మూడు ముక్కలాట.మద్యం సిండికేట్. చేపల చెర్వులు. సారా.లాడ్జీ వ్యాపారాలు నిర్వహించటం అందరికీ తెల్సిందేనని విమర్శించారు. కోదాడ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రజల కు అందుతున్నాయని చెప్పారు. రైతుబంధు పథకంపై కాంగ్రెస్ పార్టీ వి షం కక్కుతుందన్నారు.ఈ నెల 29 కోదాడలో నిర్వహించే సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ ను విజయ వంతం చేయాలని కోరారు. అనంతరం రైతు బంధు పదకాన్ని ఆపా లంటూ ఏఐసీసీ ఎన్నికల సంఘానికి పి ర్యాదు చేయటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ దష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రంలో కోదాడ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్రావు, బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి కన్మతరెడ్డి శశిధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు తొగర్ రమేష్, సొసైటీ చైర్మెన్లు కందికొండ సత్యనారాయణ,తొగరు సీతారాములు, గ్రామ శాఖ అధ్యక్షులు వుడుం కృష్ణ, గ్రామ సర్పంచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

రైతుబంధును ఆపేయమనడం కాంగ్రెస్ దుర్మార్గానికి పరాకాష్ట

- ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి

నవతెలంగాణ- కోదాడరూరల్

రైతుబంధును ఆపేయమనడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బంధును ఆపేయ్యమని ఈసీ కి పిర్యాదు చెయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరాకాష్ట అని,కాంగ్రెస్ చర్యల పై ప్రజలు ఉద్యమించి,తిరగబడాలని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయండని ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ తీరు ఉచిత విద్యుత్,పెన్షన్లు, మిషన్ భగీరథ కూడా ఆపేలా ఉందని కేసీఆర్ పథకాలు ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కు తెలంగాణ మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజలు అడుగుతున్నారని భయం పట్టుకుంది అన్నారు.కర్ణాటకలో ఏకంగా కరెంట్ కోసం సబ్ స్టేషన్లలో మొసళ్ళు వదిలే దుస్థితి వచ్చిందన్నారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కేసీఆర్ పథకాలు లేవన్నారు.ఇక్కడ కేసీఆర్ పథకాలు ఆపేస్తే దేశంలో ఎక్కడా పంచాయతీ ఉండదని కుట్ర జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు,సర్పంచులు పాముల మస్తాన్, దొంగల లక్ష్మీనారాయణ, పోట్టా విజయశ్రీ కిరణ్, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, జమ్మలమూడి నారాయణ రావు, కందరబోయిన వేలాద్రి, షేక్ ఉద్దండు, లచ్చి రెడ్డి, బాధవత్ బాబురావు,రామాంజనేయులు,జిల్లా బోసుబాబు, గోపి,అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు ,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల ఆత్మగౌరవం కాపాడేందుకు బీఎస్పీ కృషి

నవతెలంగాణ- కోదాడరూరల్

కోదాడ లో బహుజనుల ఆత్మగౌరవం కోసం బీఎస్పీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొండా భీమయ్య, రాష్ట్ర నాయకుడు పగిడిమర్రి బాబూరావు, జిల్లా ఇన్‌ఛార్జి చడాపంగు రవి కోరారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం లో బహుజనుల ఓట్ల తో ఇప్పటివరకు అగ్ర కులాల నాయకులు పెత్తనం చెలాయించారన్నారు. గత ఎన్నికల్లో బీ సీ అభ్యర్థిగా వున్న మల్లయ్య యాదవ్ ని గెలిపిస్తే ఆయన బహుజనుల ను అణగదొక్కారని విమర్శించారు. ఎంఎల్ఏ అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ప్రజా సేవకుడిగా వుండేందుకు రాజకీయాలలోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మానిఫెస్టో ను విడుదల చేసారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బీ ఎస్ పీ నాయకులు కంభంపాటి శ్రావణ్ కుమార్, సాలే చంటి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దామన్న ,పటేల్ కలిసేనా..?

- పేటలో కాంగ్రెస్ జెండా ఎగిరేనా..!
- టికెట్ ప్రకటన అనంతరం వర్గపోరేనా, నాయకులు
- కార్యకర్తల్లో అయోమయం

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డిల్లో ఎవరికి టికెట్ వచ్చినా సరే కలిసి పనిచేస్తారా లేదా అనే అనుమానాలు నియోజకవర్గంలో నెలకొన్నాయి.



పోరాటాలగడ్డ ,కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న సూర్యాపేట లో పదిహేను సంవత్సరాల పాటు వామపక్షాల పాలన అప్రతిహతంగా కొనసాగింది. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో వామపక్షాల పొత్తులతో కాంగ్రెస్, టి డి పీ లు గెలుస్తూ వచ్చాయి. 1952 నుండి 1967 వరకు సూర్యాపేట ను వామపక్షాలు ఏలాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. 1972 లో ఎడ్ల గోపయ్య గెలుపొంది తొలి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చరిత్రలోకెక్కారు. అదేవిధంగా 1978లో ఏ. పరంధాములు గెలుపొందారు. అనంతరం 1983 లో టీడీపీ నుండి ఈదా దేవయ్య,1985 లో దైదా సుందరయ్య,1989,1994 లో ఆకారపు సుదర్శన్ గెలుపొందారు. వరుసగా నాలుగు శాసనసభ ఎన్నికలలో టీడీపీ విజయం సాధిస్తూ వచ్చింది. అనంతరం 1999 లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన దోసపాటి గోపాల్ గెలుపుతోటీడీపీ పరిస్థితి దుర్భరంగా మారింది. అనంతరం వరుసగా 2004లో వేదాస్ వెంకయ్య, 2009లో రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి లు గెలుస్తూ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కంచుకోట మార్చారు. ఈ క్రమంలో 2014 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నినాదంతో దామోదర్ రెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నుండి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి విజయం సాధించిన విషయం విధితమే. కాగా 2018 లో ముందస్తు ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేటలో తిరిగి కాంగ్రెస్ పార్టీ పాగా వేసేందుకు కృషి చేసింది. కాగా ఇక్కడ దామోదర్ రెడ్డి, రమేష్ రెడ్డి ల మధ్య అంతర్గత విబేధాల మధ్య టిక్కెట్ పోరు నడిచిన విషయం తెల్సిందే . ప్రధానంగా రమేష్ రెడ్డి పార్టీలో చేరినప్పటి నుండి కొంతకాలం దామోదర్ రెడ్డి ,రమేష్ రెడ్డి లు ఎంతో అన్యోన్యత తో పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ నాయకులు, కార్యకర్తలలో ఉత్తేజం నింపారు. కాగా గత 2018 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇరువురి మధ్య నెలకొన్న టికెట్ ల పోరు అగాధాన్ని పెంచింది. ఈ క్రమంలోనే దామోదర్ రెడ్డి కి అధిష్టానం టిక్కెట్ కేటాయించడం ఆయన టిఆర్ఎస్ అభ్యర్థి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి చేతిలో ఆనాడు పరాజయం పొందిన విషయం తెల్సిందే. అప్పుడు కూడా పార్టీలో నెలకొన్న వర్గపోరు తోనే కాంగ్రెస్ ఓటమి చెందిందని కార్యకర్తలు బహిరంగంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇక అప్పటి నుంచి దామన్న, పటేల్ ల మధ్య విబేధాలు ఇప్పటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరువురు కూడా వేర్వేరుగా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు.ఇక అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా ఇరు వర్గాల వారు ఎవరికి వారే పట్టణంలో ,నియోజక వర్గంలో కార్యక్రమాలు ,ప్రెస్ మీట్లు వేర్వేరుగా నిర్వహిస్తు వచ్చారు అదేవిధంగా సోషల్ మీడియాలోనూ తమ ఉనికి ని చాటుకుంటు ,ప్రచారంతో పాటు వర్గ రాజకీయలు చూపెట్టుకుంటున్నారు. ప్రత్యర్థుల ఫోటోలు కాకుండా పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు దామోదర్ రెడ్డి ,రమేష్ రెడ్డి ల ఫోటోలు పెట్టి ఇరువురిలో ఎమ్మెల్యేగా ఎవరికి ఓటేస్తారని పేర్కొంటూ ఫేస్‌బుక్, వాట్సాప్ లో పోస్టింగులు పెట్టుకుంటూ వర్గ విబేధాలతో రచ్చ కెక్కుతున్నారు. ఇరువురు కూడా రాష్ట్ర ,కేంద్ర స్థాయి నాయకులతో టికెట్ కోసం ప్రయత్నాలు చేయటంతో పాటు ఢిల్లీలో మకాం వేసి అగ్ర నాయకుల మద్దతు కోసం ప్రయత్నాలు చేశారు. ఈతరుణంలో నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులలో టికేట్ ఎవరికి వస్తదా అనే అయోమయంతో మనోవేదనకు గురవుతున్నారు. ఇరు వర్గాలు కూడా తమ నాయకుడు కె టికెట్ వస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని పత్రికలలో టికెట్ దామోదర్ రెడ్డి కి ఖాయమైందని ప్రచారం జరగడం...ఇదే క్రమంలో సోషల్ మీడియాతో పాటు నియోజకవర్గంలో మాత్రం రమేష్ రెడ్డి కి టికెట్ ఆల్రెడీ కన్‌పామ్ అయ్యిందనే ప్రచారం హోరెత్తిస్తున్నది. ఈ ప్రచారాలతో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వారే కాకుండా ప్రజలు కూడా అయోమయానికి గురవుతున్నారు. కాగా ఇరువురి మధ్య నెలకొన్న విభేదాలపై కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను ప్రశ్నించగా సూర్యాపేట కాంగ్రెస్ కంచుకోట అని ఇరువురిలో ఎవ్వరికి టికెట్ వచ్చిన ఐక్యంగా ఉంటే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అభిప్రాయపడ్డారు. దీనికి విరుద్ధంగా ఇరువురు ఒకరిపై ఒకరు ఎత్తులు ,పై ఎత్తులకు పోతే సూర్యాపేట కాంగ్రెస్ స్థానం గల్లంతు కావడంతో పాటు పార్టీ ఘోరంగా దెబ్బ తింటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరువురు నాయకులు ఏకమై సూర్యాపేట అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకొని పార్టి కి సుస్థిర స్థానం పదిల పర్చుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు. మరి ఇప్పటికైనా దామన్న ,పటెల్ లు కలిసి టిక్కెట్ కోసం పట్టు విడుపులకు పోకుండా ఒకే మాట ,ఒకే బాట పై పయనిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా నెలకొంది. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడ గలుగుతాయా లేదా అనే సందిగ్ధం కార్యకర్తల్లో ఏర్పడింది.కాగా నేడో,రేపో టికెట్ల ప్రకటన జరిగే అవకాశం ఉంది.దీంతో ఇక్కడి రాజకీయ పరిణామాలు తారాస్థాయికి చేరే అవకాశం ఉంది.ఈ క్రమంలో టికెట్ ప్రకటన అనంతరం టిక్కెట్ దక్కని వారు తీసుకునే నిర్ణయం ఏ విధంగా ఉండనున్నదో వేచి చూడాలి.

బీఎస్పీలో పెరుగుతున్న జోష్

- వివిధ పార్టీల నుండి జోరుగా చేరికలు



నవతెలంగాణ-పెన్ పహాడ్

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలు ప్రచారంలో ముందంజలో ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో బీఎస్పీ పార్టీలో సూర్యాపేట నియోజక వర్గ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ జోష్ నింపుతున్నారు. చిన్న నుండి పైస్థాయి నాయకుల వరకు నిత్యం అందుబాటులో ఉండడమే కాక మండలంలో పగలు, రాత్రి తేడాలు లేకుండా పర్యటనలు చేస్తున్నాడు. అంతే కాక వివిధ పార్టీలలో అసంతృప్తులను పార్టీలో చేర్చుకున్నారు. మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామ యువకులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బీఎస్పీలో ఎల్లావుల కోటేష్ అధ్యక్షతన బుధవారం జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానయ్య వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుడిగా, బహుజన బిడ్డగా తమ ముందుకు వస్తున్నానని, ఏనుగు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో వీరబాబు, లింగయ్య, నరేష్, కృష్ణవేణి, హరీష్, శంకర్, వినోదు, శ్రీకాంత్, మణిదీప్, ఉపేందర్, సింహాద్రి, మహేష్, సతీష్, ధనలక్ష్మి, పాపమ్మ వెంకటమ్మ ఉండగా కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆవుల అంజయ్య, నాగరాజు, కిరణ్, హరీష్, నగేష్, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- సభాస్థలని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ కోదాడరూరల్

కోదాడలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం ఈనెల 29వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహణ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ స్థానిక నాయకులతో కలిసి సభాస్థలిని పరిశీలించారు.



70 వేల మందికి పైగా ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ కు తరలివస్తారని అన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు కేసీఆర్, ప్రతిపక్షల రోగం కుదిర్చే నాయకుడు కేసీఆర్. 60ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, రాష్టాన్ని భ్రష్టు పట్టించింది అని అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ నైజం అని అన్నారు.ఆ పార్టీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని, ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సురేష్ ప్రసాద్, వెంపటి మధుసూదన్, గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ,కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, మేదర్ లలిత, ఒంటి పులి రమా శ్రీనివాస్, పందిరి రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తా

- ఏఐఎఫ్‌బి అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా అంటూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిపిల్లి రామరాజు యాదవ్ గురువారం ముషంపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



ప్రతి ఒక్కరిని కలుస్తూ సింహం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ నియోజక వర్గాన్ని గత 30 ఏళ్లుగా అభివృద్ధి పేరుతో వందల కోట్ల కాంట్రాక్టులలో కమిషన్లు తీసుకొని నియోజకవర్గ రాజకీయాలను కలుషితం చేయడానికి మరలా డబ్బుల సంచులతో వస్తున్నారని అలాంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలంటే ప్రజా సేవగా కాకుండా డబ్బులతో నాయకులను,ఓటర్లను ప్రలోభ పెట్టడమే ధ్యేయంగా కొనసాగుతున్నారని ఇలాంటి వారి రాజకీయ వికృత చేష్టలను ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలలో రాజకీయ చైతన్యం రావాలసిన అవసరం ఉందన్నారు.బహుజన బిడ్డగా నన్ను ఆదరించి అసెంబ్లీకి పంపించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశాడు.

కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరి

కెసిఆర్ ఒక నిజాం అని భువనగిరి ఎమ్మెల్యే ఒక పైల శేఖర్ రెడ్డి ఒక దొరల వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు కుంభ అనిల్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు



గురువారం స్థానిక వైఎస్ఆర్ గార్డెన్ లో వలిగొండ మండలానికి సంబంధిం చిన నాయకులు పెద్ద ఎత్తున కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు నాయకులకు కండువాలు వేసి స్వాగతించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ధనిక రాష్ట్రమని పేర్కొన్నప్పటికీ అప్పుల కుప్పల మారిందన్నారు. ఆయన కట్టిన ప్రాజెక్టు పొంగిపోతుందని ఏద్దేవా చేశారు. రాష్ట్రమైన దేశమైన కాంగ్రెస్తోనే అభివృద్ధి జరుగుతుందన్నారు భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్లో చేరడానికి శుభసూచకం అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు భువనగిరి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ను ఆదరిస్తున్నారని తెలిపారు. వలిగొండ టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఉపేందర్ బోస్ వెలువర్తి మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ తో పాటు సుమారు 300 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ రమేష్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులుకే. సోమయ్య, కొండల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ప్రతిష్టాత్మకంగా చేస్తున్న రైతుబంధు ఆర్థిక పెట్టుబడి సహాయాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదును నిరసిస్తూ మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలు నివారించి, రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఇప్పటికే 11 విడతలుగా రైతుల ఖాతాలో డబ్బు జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, స్థానిక ఎంపీటీసీ గొరిగే నర్సింహ, జనం పల్లి సర్పంచ్ రేఖ యాదయ్య, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎస్ కే చాంద్, బొడ్డు అల్లయ్య, బాలగోని శివకుమార్, ఇనాయతుల్లా బేగ్, విక్రమ్, బొలుగుల కృష్ణ, ఈతాకుల రాజు, గోదాసు ప్రవీణ్, కొండే నవీన్, కాలేరు నటరాజ్, సింధం యాదయ్య, నోముల శంకర్, మామిండ్ల కుమార్, నల్ల సైదులు, కల్లూరి నరేష్, గాదె శ్రీకాంత్, శేఖర్, ఆరీఫ్, కోట వెంకటేష్, అనిల్, రాజు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్‌పురంకు చెందిన బొట్టు భిక్షపతి ఇటీవల అనారోగ్యానికి గురై బాధపడుతున్నాడని తెలుసుకున్న ఎజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఇచ్చిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యులు బాధితులకు గురువారం అందజేశారు. మండలంలోని చిత్తాపురంలో నల్లబాలు అంజమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబానికి పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు అంజిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, నల్లబాలు నర్సింహ, మత్స్యగిరి, రాంరెడ్డి, ఎల్లయ్య, దశరథ, సత్తయ్య కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమే

● గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్ర మొత్తం అంధకారం కావడం ఖాయమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ నాయకత్వంలో సుమారు 2 వేల మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో కరువుతో అల్లాడిన ఆలేరు నేడు పాడిపంటలతో కలకలలాడుతుందని తెలిపారు..ఈ నెల 29న ఆలేరులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో జనం హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, హాల్లా చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్, నాయకులు కర్రే వెంకటయ్య ,గంగుల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, గడ్డమీద పండరి, కంచర్ల రామకృష్ణారెడ్డి, గట్టు నిఖిల్ పాల్గొన్నారు.



గాదరి కిషోర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక చొరవతో ఆర్అండ్‌బీ రోడ్ రూ.2.90 లక్షలు, కల్వర్టులకు రూ.1.20 లక్షలు మంజూరు, అధికారంతో మాట్లాడి అదనపు నిధులు మంజూరు చేయించడం పట్ల గురువారం వారికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. రోడ్డును వేయించడం అనేది రెండు గ్రామాల ప్రజలకు, రైతులకు వరంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవికాలువ గ్రామ ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్, మాజీ సర్పంచ్ పొన్నాల చంద్రకళ, గ్రామశాఖ అధ్యక్షులు మారోజు వెంకన్న, నక్క అబ్బయ్య, చిగ్గుల వీరయ్య, బొమ్మగాని నాగయ్య, చెరుకు మధు, పనుమటి బిక్షయ్య, కొలుగురి రాములు, కంచనపల్లి గీత, మారోజు శైలజ లక్ష్మీదేవి కాల్వ గ్రామ ప్రజలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణలి-భూదాన్ పోచంపల్లి

పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసే పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని మరోకసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దంతూరు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి పాల్గొని సందర్భంగా మాట్లాడారు. పైల శేఖర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు రైతులకు రుణమాఫీ ఉచిత విద్యుత్ పెన్షన్లు గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులేకుండా పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర కల్పించిన ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశం పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డిసింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి కోట మల్లారెడ్డి ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం సర్పంచి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నారాయణరెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని జిల్లా రిపోర్టర్ కందుకూరి సోమయ్య తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం దశదినకర్మను పురస్కరించుకొని భువనగిరి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఓటింగ్ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి

● కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



పోలింగ్ విధానంపై, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సెక్టార్ అధికారులకు సూచించారు. గురువారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు పోలింగ్ విధానంపై నిర్వహించబడిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అతి ముఖ్యమైనదని, మీ సెక్టారుకు మీరు రిటర్నింగ్ అధికారి వంటి వారని, రూట్ మ్యాపులపై అవగాహన ఉండాలని, మీ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించుకోవాలని, అప్రమత్తంగా ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఈవిఎం లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సెక్టార్ అధికారికి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం, వివి ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి తగిన సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ల పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని, ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వ్ ఈవీఎంలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై పూర్తి పట్టి ఉండాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్ కోసం ఫామ్ 17-సి పోలింగ్ ఏజెంట్లకు ఇవ్వాలని, ఇవిఎం యంత్రాలపై అవగాహన, సీలింగ్ చేసే విధానంపై అవగాహన పొందాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్ట్స్, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, మాక్ పోల్ సందర్భంగా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లలో ఏదైనా పనిచేయకపోయినా దానిని మాత్రమే మార్చాలని, పోలింగ్ జరిగే సందర్భంలో మాత్రం ఏది పనిచేయకపోయినా అన్నింటిని మార్చాలని, ఈ సందర్భంగా మాక్ పోల్ తిరిగి నిర్వహించాలి, కానీ ఒక్కొక్క అభ్యర్థికి ఒక ఓటును మాత్రమే వేయించాలని తెలిపారు. పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

'4 కోట్ల ప్రజల సంపద కేసీఆర్ పాలవుతుంది'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే నాలుగు కోట్ల మంది ప్రజల సంపద కేసీఆర్ కుటుంబం, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేల పాలౌతుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం. ఉపేందర్‌రెడ్డితో కలిసి ఆలేరు పట్టణంలో గురువారం కనకదుర్గ ఆలయంలో బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీర్ల ఐలయ్య సమక్షంలో కుమార్ 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'అభివృద్ధికి పట్టం కట్టండి'

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు భూదాన్ పోచంపల్లి కేంద్రంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధిలైట్లు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు నియోజకవర్గంలో పోచంపల్లి మున్సిపాలిటీకి అధిక మొత్తంలో నిధులు కేటాయించి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామన్నారు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని పోచంపల్లి కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ఉంచడానికి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ , వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పట్టణ శాఖ అధ్యక్షులు సీత వెంకటేశం, పాటి సుధాకర్ రెడ్డి, చిలువేరు బాలనరసింహ, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, పెద్దల చక్రపాణి, జినుకల యాదగిరి, వంగూరి పెంటయ్య, రమేష్, పాల్గొన్నారు.

'ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధిచేసి చూపిస్తా'

నవతెలంగాణ-రాజపేట



ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం రాజపేట మండలం సింగారం, నమిలే, ఆత్మకూరు మండలం పల్లెపహాడ్, టిరేపక, బొమ్మలరామరం పిల్లిగుండ్ల, గుండాల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ , కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుదిగె పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకురాలు సుమలత, గంధ మల్ల నర్సింలు, వీరేశం ,బాలరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

నవతెలంగాణ-బీబీనగర్

మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం నాడు బ్రాహ్మణపల్లి లక్ష్మీదేవి గూడ, పెద్దపలుగు తండా, జంపల్లి, రామునిగుండ్ల తండా, ఎర్రబెల్లి తండా, అన్నంపట్ల, తదితర గ్రామాల్లో ఐకెపి ఏపిఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ సంఘాల అధ్యక్షురాలు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సునీల్ రెడ్డి, సీసీలు శ్రీలత, మల్లేష్ ,నర్సింహ రైతులు, సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.



బీఆర్ఎస్ నుండి సస్పెన్షన్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలోని గురువారం, బీ ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దొంతిసరం శంకర్, పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డమిది శ్రీనివాస్ లు బీ ఆర్ ఎస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుండటంతో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య వారిద్దరినీ పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఆలేరు నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మిట్ట వెంకటయ్య, మా రెడ్డి కొండల్ రెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
12
శుక్రవారం | అక్టోబర్ 27 2023 | www.navatelangana.com

రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ ధర్నా



నవతెలంగాణ-పోచంపల్లి

రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ గురువారం పెద్దగూడెం అల్లినగర్ జూలూరు గ్రామస్తులు పోచంపల్లి బీబీనగర్ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జూలూరు పిల్లాయిపల్లి రోడ్డు గుంటలు పడి నెలలు గడుస్తున్న కనీసం వాటిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రజాప్రతినిధులు ఉదయము వివిధ పనుల నిమిత్తం హైదరాబాదుకు వెళుతూ రాత్రి సమయంలో తిరిగి వస్తున్న సందర్భాల్లో రోడ్లు గుంటలు పడడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి పలు సార్లు ఎమ్మెల్యే ఎంపీపీ దృష్టి తీసుకెళ్లిన కనీసం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు సుధాకర్ రెడ్డి నవీన్ రెడ్డి కృష్ణారెడ్డి రాఘవరెడ్డి రవి రాంరెడ్డి శ్రీశైలం యాదవ్ కాసుల అంజయ్య గ్రామ యువకులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్‌లో ...
త్రిముఖ పోటీ



- **ఖరారైన ప్రధాన పార్టీల అభ్యర్థులు**
- **బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటా పోటీ ప్రచారం**
- **కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు**
- **బీఆర్ఎస్ కష్టమే అంటున్న సర్వేలు**

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గం ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారయ్యారు.బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నోముల భగత్,కాంగ్రెస్ నుంచి కుందూరు జయవీర్ రెడ్డి, బీజేపీ నుంచి కంకణాల నివేదిత రెడ్డి అధిష్టానాలు అధికారికంగా ప్రకటించాయి. దీంతో నియోజకవర్గంలో ఈ సారి ఆసక్తికర పోరు ఉంటుందని చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల అభ్యర్థులు వివిధ రూపాలలో ప్రచారం మొదలుపెట్టారు.

రెండవ సారి భగత్ జయించేనా..?

ప్రస్తుత ఎమ్మెల్యే నోములు భగత్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఈయన 2020ఉపఎన్నికలో లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని పార్టీ క్యాడర్ తీవ్రంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. రెండవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైతే రాష్ట్ర క్యాబినెట్ హెూదా రావడం పక్కా అని ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే నియోజకవర్గంలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి జరగలేదని ప్రజలు తమ అసంతృప్తిని బహిరంగానే తెలుపుతున్నారు.సాగర్ బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి శగలు గుప్పు మంటున్నాయి. తన తండ్రి మరణంతో ఎం ఎల్ ఏ గా గెలిచినప్పటినుంచి అసమ్మతి ఎక్కువైంది.దీంతో బీఆర్ఎస్ ఓటు బ్యాంకును కాపాడు కొనుటకు నానా తంటాలు పడుతున్నారు.

- జయవీర్ కల నెరవేరేనా..?

నాగార్జున సాగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావాలనే ఆశతో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు జయవీర్ ఎమ్మెల్యే కావాలనే కోరిక నెరవేరుతుందా అని కాంగ్రెస్ శ్రేణుల్లో కలవరం రేపుతుంది. సాగర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావాలనే ఆశతో జయవీర్ టికెట్ సాధించు కూన్నారు.గతంలో కాంగ్రెస్ కంచు కోట అయిన సాగర్ ప్రస్తుతం బిఆర్ఎస్ గా మారింది.ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరాలని మాజీ మంత్రి జానారెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రచించారు.దీంతో సాగర్ నియోజకవర్గం లో గతంలో పార్టీని వీడిని వారంతా కాంగ్రెస్ లో చేరారు. పెదవూర, అనుముల, గుర్రంపోడ్, నిడమానూరు, తిరుమల గిరి సాగర్ లో ఇప్పటికే చాలా మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. దీంతో కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయి.దసరా పండుగ కూడా అయిపోవడం తో మంచి రోజున ప్రచారాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ప్రచారం ముమ్మరం చేయనున్నారు.నాగార్జున సాగార్లో 7సార్లు జనారెడ్డి విజయం సాదించారు. ఈసారి కాంగ్రెస్ టికెట్ ఆయన తనయుడు జయవీర్ ఇప్పించారు. ఎలాగైనా తనయున్ని గెలిపించు కోవాలని జనారెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ఖ్యాడర్ ను బలోపితం చేస్తూ తనదైన శైలి లో ప్రచారం నిర్వహిస్తున్నారు.2018లో నోముల నరసింహమ్మాయ్య జనారెడ్డి గెలుపొందారు. 2020లో అనారోగ్యం తో నరసింహమ్మాయ్య మృతి చెందారు.ఆతరువాత2020 లో జరిగిన ఉప ఎన్నికలో అయన తనయుడు నోముల భగత్ విజయం సాదించారు. అయితేగత నెల రోజులు ముందు వరకు సాగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ బలంగానే వుంది. కానీ ఇప్పుడు అపరిస్థితి అంతా మారిపోయింది. జనారెడ్డి గతంలో పార్టీ వీడిన వారినందరిని తిరిగి పార్టీ లోకి ఆహ్వానించారు. దాంతో సాగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో బిఆర్ఎస్ భారీ షాక్ తగిలింది. వేలాదిగా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దవూర, గుర్రంపోడ్, అనుముల, తిరుమలగిరి సాగర్ మండలాలలో అధిక సంఖ్య లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి.అయినా నిరుత్సాహం చెందకుండా ప్రజల మధ్యనే బి ఆర్ ఎస్ నాయకులు తిరుగుతూ ప్రచారన్ని హెూరెత్తిస్తున్నారు.ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్ గ్రామాల్లో చాప కింద నీరులా ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఒకే పార్టీలో ఉండి ప్రజా వ్యతిరేకత పొందడంతో తనకు అనుకూలంగా ఉంటుందని, సానుభూతి ఓట్లతో ఎలాగైనా ఈసారి గెలిచి తీరాలన్న కసితో బి ఆర్ ఎస్ కార్యకర్తలు కష్టపడుతున్నారు. నామినేషన్ల ప్రారంభమైన తర్వాత వివిధ పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాలను ముమ్మరం చేయనున్నట్లు తెలుస్తుంది.

ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన దరఖాస్తుల పరిశీలన

- **కలెక్టర్ కర్ణన్**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నల్గొండ జిల్లా స్థాయి సమావేశం కమిటీ చైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధ్యక్షతన గురు వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ కర్ణన్ కమిటీ సభ్యులతో కమిటీ పనితీరుపై కూలంకషంగా చర్చించడం జరిగింది. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం, జారీ చేసిన అనుమతులు తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసిఎంసి కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. అన్ని ప్రధాన దిన పత్రికలు ప్రతి రోజు పరిశీలిస్తూ ఎన్నికల



ప్రచార ప్రకటనలు, పెయిడ్ న్యూస్, ఎన్నికల ప్రవర్తన నియమావళికి భిన్నంగా అభ్యంతరక రీతిలో ఉండే అంశాలతో కూడిన న్యూస్ గుర్తించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను అనునిత్యం నిర్విరామంగా నిశిత పరిశీలన జరపాలని, అవసరమైన వాటిని తగిన రీతిలో రికార్డు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మీడియా నోడల్ అధికారి పరిశ్రమల శాఖ జి.యం.కోటేశ్వర రావు, డీపీఆర్ఓ, పి.శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్, కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీలను నమ్మి ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలు

- **కాంగ్రెస్ పార్టీ రైతు, దళిత వ్యతిరేకి**
- **అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు**
- **దళిత బంధు ఆపాలని చూడటం సిగ్గుమాలిన పని**
- **విలేకరుల సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి**



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాంగ్రెస్ నేతలు చెప్పే బూటకపు హామీలను నమ్మి ఆ పార్టీకి ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది. కాంగ్రెస్ పార్టీ రైతు, దళితుల వ్యతిరేక పార్టీ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయానికి సాయంగా పది ధపలుగా రబీ,ఖరీఫ్ సీజన్ లకు రైతు బంధు పథకం అమలు చేస్తుంటే వారి అభివృద్ధిని చూసి ఓర్వలేని నాయకులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాణిక్ రావు ఠాక్రే లు ఢిల్లీ లో కేంద్ర ఎన్నికల సంఘం కి పిర్యాదు చేసారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలకు వ్యవసాయం అంటే ఏంటో, రైతుల కష్టాలు ఏమిటో అస్సలు తెలియదు అన్నారు. ఇక దళితుల అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని దళిత బంధు పథకాన్ని కూడా నిలుపుదల చేయాలని కాంగ్రెస్ నేతలు పిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు ఇచ్చే 24 గంటల కరెంట్, మిషన్ భగీరథ వాటర్ ని కూడా ఆపేయాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదులు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీ రామారక్ష అని చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలకు తగిన బుద్ధి చెప్పాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రజలు నమ్మరు

- **నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం**

నవతెలంగాణ-నకిరేకల్



ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓగోడు, నడిగూడెం, పాలెం, నోముల, వల్లభాపురం గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 1000 మంది నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో వేముల వీరేశం సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని పేర్కొన్నారు. పరీక్షలు రద్దు వాయిదా వేస్తున్న ఈ బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పాలెం ఒగోడు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి ఏసు పాదం, యా స కరుణాకర్ రెడ్డి, సామ రవీందర్ రెడ్డి, గుడిపల్లి బాల నరసయ్య, సర్పంచులు మల్లెబోయిన జయమ్మ, ఉప సర్పంచ్ నయీమ్, ఎంపీటీసీ షేక్ యాస్మిన్, లోడే సాగర్, మాజీ సర్పంచ్ భాదిని వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధిని కొనసాగిస్తా

- **ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్**

నవతెలంగాణ-మద్దిరాల



మరోసారి ఎమ్మెల్యే గా గెలిపించండి అభివృద్ధిని కొనసాగిస్తానని తుంగతుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాధరి కిశోర్ కుమార్ ప్రజలను కోరారు.గురువారం మండలంలోని పోలుమళ్ల,గోరంట్ల చౌల్ల తండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధికి నాంది పలికారనీ అలాంటి మహానేత మరోసారి ముఖ్యమంత్రిగా చేసే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ఏ రజాక్,మండల నాయకులు, విష్ణువర్ధన్ రెడ్డి,గోరంట్ల సర్పంచ్ దామెర్ల వెంకన్న,సిరంశెట్టి వెంకన్న,పొలుమల్ల గ్రామ ఎంపిటిసి ఉమా మల్లారెడ్డి,చౌల్లా తండ సర్పంచ్ లావుద్య వెంకన్న, మండల నాయకులు పాలబిందెల శ్రీనివాస్,ఆకుల వుప్పలయ్య, భరత్ , తదితరులు పాల్గొన్నారు.